సాక్షి 24|7

శ్రీకాకుళం

మంగళవారం 2-1-2018



ప్రమాదానికి కారణమైన వరినూర్పు యంత్రం


- నూర్పు యంత్రం బోల్తాపడి ముగ్గురు మృతి
- మృతులంతా మహిళా కూలీలే..
- విషాదంలో లొద్దపుట్టి గ్రామం
- డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం!



కొచ్చెర్ల తులసమ్మ మృతదేహం



తిప్పన కూర్మమ్మ మృతదేహం



దక్కత జానికమ్మ మృతదేహం


పొలం కంట కన్నీరు ఒలికింది. బతుకంతా తన ఒడిలో గడిపి, ఆ ఒడిలోనే కన్ను మూసిన ఆ ఆడ బిడ్డల మృతదేహాలు మోయలేక పుడమి తల్లి కుమిలికుమిలి రోదించింది. లోకమంతా కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న వేళ బలవంతాన బతుకులకు వీడ్కోలు చెప్పిన ముగ్గురు పడతుల ఆర్తనాదాలు వినలేక, తన మట్టిలో కూరుకుపోయి ఆఖరి ఊపిరి వదిలిన క్షణాలను భరించలేక ఆ భూమి మరుభూమిగా మారి మూగైపోయింది. ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టిలో నూతన ఏడాది తొలిరోజైన సోమవారం వరి నూర్పు యంత్రం బోల్తాపడిన ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. నూర్పు కోసం కళ్లానికి వెళ్లి.. డ్రైవర్ నిర్లక్ష్యంతో అక్కడే ప్రాణాలు వదిలారు. ఈ దుర్ఘటనతో ఆ పల్లె తల్లడిల్లిపోయింది. ఈ ఘోరంలో దక్కత జానికమ్మ (27), తిప్పన కూర్మమ్మ (48), కొచ్చెర్ల తులసమ్మ (40) మృత్యువు ఒడిలోకి చేరారు. ఈ విషయం తెలిసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవ్వగా... గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

పొలం మరుభూమైంది!

ఇచ్ఛాపురం రూరల్: వరి నూర్పు యంత్రం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మహిళలు తిరిగిరాని లోకానికి చేరడంతో ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇదే గ్రామానికి చెందిన దక్కత జానకమ్మ, తిప్పన కూర్మమ్మ, కొచ్చెర్ల తులసమ్మలు స్నేహితులు. గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటూ పొట్ట పోసుకునే నిరుపేదలు. సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన వేణు రెడ్డి, ఉప్పాడ శ్రీరాములు రెడ్డి పంట నూర్పు పనుల కోసం నూర్పు యంత్రం యజమాని పరపటి పరుశురాం రెడ్డితో కలసి వెళ్లారు. ఉదయం వేణు రెడ్డి పంట పొలంలో నూర్పు యంత్రంతో

- మిగతా 2లో

ఈసారైనా?



మూతబడిన ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ

సాక్షి ప్రతినిధి–శ్రీకాకుళం:

పొందూరులో ఐటీ హబ్... ఎచ్చెర్లలో ట్రిపుల్ ఐటీ.. శ్రీకాకుళమేమో స్మార్ట్ సిటీ.. ఆ సిటీ చుట్టూ రింగ్ రోడ్డు.. జిల్లాకు ఎయిర్‌పోర్టు.. తీరంలో భావనపాడు పోర్టు.. ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం.. ఒకవైపు కాకరాపల్లి థర్మల్ వెలుగులు.. మరోవైపు వంశధార నదీ జలాల గలగలలు.. ఇవన్నీ చెబుతుంటే సగటు సిక్కోలు ప్రజలకు చప్పున గుర్తువచ్చే వ్యక్తి ఎవ్వరో కాదు? సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబే! ఎందుకంటే గత సాధారణ ఎన్నికల నాటి నుంచి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడున్నరేళ్ల కాలంలో జిల్లా పర్యటనకొచ్చినప్పుడల్లా సీఎం చెప్పే హామీలే ఇవి! ఒక్క ట్రిపుల్ ఐటీ, వంశధార రెండో దశ పనులు మినహా సీఎం హామీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది! ఈనెల 4వ తేదీన సీఎం పదోసారి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఈసారైనా ఆ దీర్ఘకాల పెండింగ్ ప్రాజెక్టులకు ఏవిధంగా మోక్షం కలిగిస్తారో, లేదో చూడాల్సిందే!

–టీడీపీ అధికారం గడువు మహా అయితే ఏడాది కాలం ఉంది. తర్వాత ఆర్నెళ్లు ఆపద్ధర్మమే! పదేళ్ల ప్రతిపక్ష పాత్ర నుంచి అధికారంలోకి రావడానికి జిల్లాకు చంద్రబాబు పలు హామీలు ఇచ్చారు. వాటిలో ముఖ్యమైన 50 హామీల్లో నెరవేరిన వాటిలో చెప్పుకోదగిన శాశ్వత ప్రాతిపదిక ప్రాజెక్టులేవీ కానరావు!


– శ్రీకాకుళం నగరంలో రూ.119 కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మిస్తామని, నగరం చుట్టూ 19.20 కి.మీ. పొడవున రూ.150 కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తామని రైతు సదస్సు (14.02.2015)లో సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటివరకూ అతీగతీ లేదు.

– ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీని 2002లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వమే ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించేసింది. 2014 ఎన్నికల ప్రచారంలో దాన్ని మళ్లీ తిరిగి తెరిపిస్తామని, అదీ సహకార రంగంలోనే పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రైతులు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని (పిల్)ను విచారించిన

- మిగతా 2లో

చిందేసిన మందు బాబులు!

- నూతన సంవత్సం వేళ మూతబడిన ఆలయాలు
- నిరుత్సాహానికి గురైన భక్తులు



శ్రీకాకుళం రూరల్:

నూతన సంవత్సరం వేళ ఆలయాలకు వెళ్లి పూజలు చేయించుకోవాలనుకున్న భక్తుల సెంటిమెంట్‌ను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా జీవో రూపంలో పక్కదారి పట్టించింది. నూతన సంవత్సర వేడుకలు ఏ ఆలయంలో కూడా జరపరాదంటూ హుకుం జారీ చేసింది. దీంతో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఆదివారం రాత్రి ఉత్సాహం చూపిన వారికి ఆలయ దర్శనం లేకుండా పోయింది. ఇదే సమయంలో మద్యం దుకాణాలు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం అర్ధరాత్రి దాటే వరకూ తెరిచే ఉంచారు. అయినా అధికారులు కనీసం పట్టించుకోలేదు. ఏటా కొత్తసంవత్సరం సందర్భంగా ఆలయాలన్నీ నూతన వస్త్రాలతో, రకరకాల పువ్వులతో అలంకరణ చేయడం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం కొత్త నిబంధన కారణంగా ఆ పరిస్థితి లేకుండా పోయింది. తాగినోడికి తాగినంత సమయం ఆలయాలను మూసివేయించిన సర్కార్.. వైన్ షాపుల విషయంలో భిన్నమైన వైఖరిని అవలంబించింది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకూ యథేచ్ఛగా తెరచి ఉంచుకొని

- మిగతా 2లో

అడ్రస్ లేని బతుకు

- వంశధార నిర్వాసితులకు చిరునామా కరువు
- 'జన్మభూమి–మా ఊరు' సభలకు ఎక్కడ హాజరుకావాలో తెలియని వైనం

7లో

కొత్త ఏడాది.. కోటి ఆశల వారధి

- వైఎస్‌ఆర్‌సీపీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు

ఆరోగ్యం అభివృద్ధి దిశగా కొత్త ఏడాది

- ఆదిత్యునికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఉన్నతాధికారులు

- వివరాలు 11,16 లో

ఈసారైనా?

▶మొదటిపేజీ తరువాయి

హైకోర్టు ధర్మాసనం కూడా ఆ ఫ్యాక్టరీని సహకార రంగంలోనే పునఃప్రారంభించాలని, ప్రభుత్వానికి పరాధీనం చేసే అధికారం లేదని తీర్పు చెప్పింది. తీరా గత ఏడాది ఈ ఫ్యాక్టరీకి చెందిన 74 ఎకరాల విలువైన భూములు ఏపీఐఐసీకి బదలాయించేశారు. తద్వారా పరిశ్రమల ఏర్పాటు పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేయడానికే ఇదంతా చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ రైతులు మళ్లీ షేర్ ధనం సేకరించి ఇస్తే, అలా వచ్చిన మొత్తాన్ని మూలధనంగా చూపించి బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి ఫ్యాక్టరీని తెరపిస్తామని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ కొత్త పల్లవి అందుకున్నారు. కానీ ఆచరణలో అవేవీ కానరావట్లేదు.

- కళింగపట్నం, భావనపాడు రేవుల్లో ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తామని సీఎం జిల్లాకు వచ్చిన ప్రతి సందర్భంలోనూ వల్లెవేశారు. ఇటీవల భావనపాడు వద్ద ఫిషింగ్ హార్బర్‌కు బదులు మర్చంట్ హార్బర్ (పోర్టు)ను ప్రైవేట్ యాజమాన్యం అదానీ గ్రూపునకు అప్పగించేశారు. కానీ అదీ కొలిక్కిరాలేదు. భూసేకరణ దశలోనే స్పష్టత లేక గందరగోళంగా మారింది.
- టెక్కలి నియోజకవర్గంలోని సంతబొమ్మాళి మండలంలో వివాదాలకు నెలవైన ఈస్ట్‌కోస్టు థర్మల్ విద్యుత్తు కేంద్రం నిర్మాణ పనులు అర్థంతరంగా నిలిచిపోయాయి. దాన్ని జెన్‌కో యాజమాన్యం కిందకు తీసుకొచ్చి ఆ భారం ప్రజలపై మోపడానికి అధికార పార్టీ నాయకులు విఫలయత్నాలు చేసిన సంగతి బహిరంగ రహస్యమే.
- తాము అధికారంలోకి వస్తే బీల ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల అనుమతుల జీవో రద్దు చేస్తామని, బీలను సురక్షిత ప్రాంతంగా గుర్తిస్తామని సీఎం హామీ ఇచ్చినా తర్వాత స్వరం మారిపోయింది. బహుళ ఉత్పత్తి పరిశ్రమలు నిర్మించడానికి అదే సంస్థకు అనుమతి ఇస్తూ 329 జీవో విడుదల చేశారు. దీన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.
- వంశధార ఫేజ్–2 ప్రాజెక్టు పనులు పూర్తి చేసి జనవరి 5వ తేదీన జాతికి అంకితం చేస్తామని అధికార పార్టీ నాయకులు ఏడాదిన్నరగా హడావుడి చేస్తున్నా అందుకు తగ్గట్లుగా నిర్మాణ పనులు మాత్రం సాగట్లేదు. 87వ ప్యాకేజీ పనులు చేస్తున్న అధికార పార్టీ ఎంపీ సీఎం రమేష్‌కు చెందిన రిత్విక్ ప్రాజెక్ట్స్ సంస్థకు గడువు పెంచుతూ తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు నేరడి బ్యారేజీ నిర్మాణానికి వంశధార ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చినా ఒడిశా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ రాష్ట్రం అభ్యంతరాలపై అక్కడి నాయకులతో చర్చించేందుకు ఎలాంటి చొరవ చూపట్లేదనే విమర్శలు వస్తున్నాయి.
- వంశధార–నాగావళి నదులను అనుసంధానం చేస్తామని, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామని జనచైతన్య సదస్సు (10.12.2015)లో సీఎం హామీ ఇచ్చారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు నిధుల విషయంలో పాలనాపరమైన అనుమతులు ఇచ్చినా పనులు మాత్రం ఇంకా మొదలుకాలేదు.
- నదీ తీరాల్లో వరద గట్ల నిర్మాణం పూర్తి చేస్తామని మూడేళ్ల క్రితమే సీఎం హామీ ఇచ్చినా పనుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది.
- పోలాకి మండలంలోని డీఎల్ పురం, సుసారం, ప్రియాఅగ్రహారం గ్రామాల్లోని రైతుల తుంపర భూములకు సముద్ర నీటిపోటు నుంచి రక్షణ కల్పించేందుకు డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని రైతు సదస్సు (14.02.2015)లో ఇచ్చిన హామీదీ అదే పరిస్థితి.
- తోటపల్లి ప్రాజెక్టు నుంచి సాగునీరు 2015 సంవత్సరం నాటికే పూర్తి స్థాయిలో అందజేస్తామన్నా ఇప్పటికీ సాధ్యం కాలేదు. కాల్వల ఆధునికీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి.
- ఎచ్చెర్ల మండలంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు ఇప్పటికీ గందరగోళ వ్యవహారంగానే ఉంది. తొలుత 320 ఎకరాలు కేటాయించినట్లు ఇచ్చిన ఉత్తర్వులను తర్వాత ఉపసంహరించుకున్నారు. చివరకు 200 ఎకరాలు ఖాయం చేశారు. కానీ ఏ భూమి ఇస్తారో స్పష్టత రాలేదు. ప్రస్తుతం నూజివీడు క్యాంపస్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కొనసాగుతున్న శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీని ఈ విద్యా సంవత్సరంలోనే శ్రీకాకుళానికి తరలించి తరగతులు ప్రారంభిస్తామన్న హామీ ఇప్పటికీ అమలుకాలేదు. శాశ్వత భవనాల నిర్మాణం గాకుండా మూతపడిన ఓ ఇంజనీరింగ్ కళాశాల భవనాలను లీజుకు తీసుకొని ప్రజాధనాన్ని అందుకు వెచ్చిస్తున్నారు.

ఉద్దానం ప్రజలకు ఊరటేది?

ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ రోగులను ఆదుకుంటామని ప్రతి పర్యటనలోనూ సీఎం, మంత్రులు హామీలిస్తూ వచ్చారు. ఇటీవల పాలకొండ నియోజకవర్గంలో పర్యటనకు వచ్చినప్పుడు కిడ్నీ రోగులకు పింఛన్ హామీ ఇచ్చారు. ఈ ప్రకారం కనీసం ఉద్దానం ప్రాంతంలో 30 వేల మందికి పింఛన్ అందాలి. కానీ ప్రభుత్వాసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకున్నవారికే అంటూ షరతులు విధించడంతో లబ్ధిదారుల సంఖ్య 300కు మించలేదు. టెక్కలి, పాలకొండ, సోంపేట ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుతోనే సరిపెట్టేశారు. ఉద్దానం తాగునీటి ప్రాజెక్టును రూ.20 కోట్లతో ఆధునీకరిస్తామన్న హామీని అటకెక్కించి శుద్ధజలం సరఫరా అంటూ కొత్త పథకాన్ని తెరపైకి తెచ్చారు. తీరా అదీ నామమాత్రంగానే అమలవుతోంది. అలాగే కవిటి మండలంలో ఉద్యాన కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీకి అతీగతీ లేదు. వరుస తుఫానులు, తెగుళ్లతో నష్టపోయిన కొబ్బరి రైతులను ఆదుకొనే చర్యలు ఇప్పటికీ లేవు.



కిడ్నీ నిర్ధారణ పరీక్షల కోసం బారులు తీరిన ఉద్దానం ప్రజలు (ఫైల్)



రోదిస్తున్న మృతుల బంధువులు

పొలం మరుభూమైంది !

▶మొదటిపేజీ తరువాయి

పంట నూర్పు చేసిన అనంతరం సాయంత్రం కొద్ది దూరంలో ఉన్న ఉప్పాడ శ్రీరాములు పంట పొలానికి బయలుదేరారు. ట్రాక్టర్ వెనుక భాగానికి తొట్టె స్థానంలో అమర్చిన వరినూర్పు యంత్రానికి కుడివైపు సేఫ్టీగా ఉన్న జాలీ స్టాండ్‌పై ముగ్గురూ కూర్చున్నారు. పంట పొలాల్లో కొంత దూరం వెళ్లాక పొలానికి అడ్డుగా ఉన్న గట్టుపై ట్రాక్టర్‌ను ఎక్కించే క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నూర్పు యంత్రం అదుపు తప్పి కూలీలు కూర్చున్న వైపునకు బోల్తా పడింది. దీన్ని చూసిన సమీపంలో ఉన్న కూలీలు, రైతులు చేరుకొని..యంత్రాన్ని పైకి లేపారు. అయితే గుండెలపై బలంగా యంత్రం పడిపోవడంతో ఊపిరి ఆడకుండా సంఘటనా స్థలంలోనే ముగ్గురూ మృతి చెందారు.

కూతురు మృతితో అనాథగా మారిన తండ్రి భార్య మృతి చెందడంతో మరో పెళ్లి చేసుకోకుండా కూతురు దక్కత జానకమ్మపై ఆధారపడి తండ్రి తులసయ్య జీవిస్తున్నాడు. ఇప్పుడు కూతురు కూడా తనువు చాలించడంతో అనాథయ్యాడు. కుమార్తె మృతి చెందడంతో తనను ఎవరు పోషిస్తారని ఆ తండ్రి కన్నీరుమున్నీరమవుతున్నాడు.

తల్లిప్రేమకు దూరమైన కొడుకు..

మరో మృతురాలు తిప్పన కూర్మమ్మ కుటుంబం పరిస్థితి ఇప్పుడు రోడ్డున పడింది. ఆదుకుంటాడనుకున్న భర్త జయరాం చాలా ఏళ్ల క్రితమే చనిపోయాడు. దీంతో వీరికి ఉన్న ముగ్గురు పిల్లల్లో ఇద్దరు ఆడ పిల్లలకు కూర్మమ్మే కాయకష్టం చేసి పెళ్లిళ్లు చేసింది. ఉన్న కొడుకు కోసం కూలి పనులు చేస్తుండేది. కూర్మమ్మ ఆకస్మిక మృతితో కొడుకు తల్లిప్రేమకు సైతం దూరమయ్యాడు. తల్లి మరణ వార్త విని సంఘటన స్థలానికి చేరుకున్న కుమారుడు అమ్మా నన్ను విడిచి వెళ్లిపోయావా అంటూ రోదించిన తీరు అక్కడి వారిని కలచివేసింది.

పెద్ద దిక్కును కోల్పోయారు..

ప్రమాదంలో చనిపోయిన కొచ్చెర్ల తులసమ్మ కూడా వితంతువు. ఈమెకు నలుగురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు కొడుకుల కోసం తులసమ్మ రోజంతా పనులకు వెళ్లి.. వచ్చే డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకువచ్చేది. ఆమె మృతి చెందడంతో ఇప్పుడా ఆ కుటుంబం పెద్ద దిక్కులేనిదైపోయింది.

కేసు నమోదు

ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సీఐ ఎం.అవతారం, ఎస్సై మంగరాజులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదాని కారణాలను ఆరా తీశారు. ముగ్గురి మహిళల మృతదేహాలను ఇచ్ఛాపురం సామాజిక ఆస్పత్రికి పోస్టుమారం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై జీవన్‌కుమార్ తెలిపారు.

డీఎస్పీ ఆరా

ముగ్గురు మృహిళలు చనిపోయిన విషయం తెలుసుకున్న కాశీబుగ్గ డీఎస్పీ రాఘవ, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు సోమవారం రాత్రి ఇచ్ఛాపురం సామాజిక ఆస్పత్రికి చేరుకున్నారు. మృతుల బంధువులను ఓదార్చారు. మంగళవారం ఉదయం పోస్టుమార్టం ప్రక్రియను పూర్తి చేయాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు.

జాతీయ స్థాయి అండర్-16 టెన్నిస్ పోటీలు ప్రారంభం

కావలి: కావలిలోని విశ్వోదయ విద్యాసంస్థలకు చెందిన విట్స్, వెక్ ఇంజినీరింగ్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి అండర్–16 టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో డీఆర్ స్మారక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. 14 రాష్ట్రాలకు చెందిన 128 మంది బాలురు, బాలిక క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు జరిగే పోటీల్లో టెన్నిస్ క్రీడాకారులకు పాయింట్లు లభ్యమవుతాయి. ర్యాంకింగ్ కోసం అవసరమైన పాయింట్లు కావాలంటే ఇండియా టెన్నిస్ అసోసియేషన్ (ఐటీఏ–ఐటా) గుర్తించిన దేశంలోని టోర్నమెంట్‌ల్లో విధిగా ఆడాలి. దేశవ్యాప్తంగా ఐటా గుర్తింపు కేవలం ఆరు టోర్నమెంట్లకే ఇచ్చింది. అందులో కావలి విశ్వోదయ ఇంజినీరింగ్ విద్యా సంస్థలు నిర్వహించే టోర్నమెంట్ కూడా ఒకటి కావడం గమనార్హం. ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నమెంట్‌ను 2006 నుంచి నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా జరిగిన క్వాలిఫై మ్యాచ్‌ల్లో విజేతలైన వారికి కూడా పాయింట్లు కేటాయించారు.

బాలికల విభాగంలో విజేతలు

పావని పతక్ (తెలంగాణ) శ్రీచంద్ర (తమిళనాడు)పై 6–3, 6–0 స్కోర్‌తో విజయం సాధించారు. కుందన (తెలంగాణ) కుహిబ్‌నాధ్ (కర్ణాటక)పై 6–2, 6–0 స్కోర్‌తో గెలుపొందారు. హరిణి అభినయ (తమిళనాడు) మలిష్క(తెలంగాణ)పై 6–0, 6–0 స్కోర్‌తో గెలుపొందారు. సాయిదివ్య(తమిళనాడు) కుషీరావు(తెలంగాణ)పై 6–2, 7–5 స్రోతో గెలుపొందారు. రేష్మ (కర్నాటక) అనీషసాయి (ఆంధ్రప్రదేశ్)పై 6–2, 6–2 స్కోర్‌తో విజయం సాధించారు. జాహ్నవి(తెలంగాణ) సౌమ్యజైన్ (తెలంగాణ)పై 6–2, 6–1 స్కోర్‌తో గెలుపొందారు. అతిథి (తమిళనాడు) భూమిఖర్ (పశ్చిమ బెంగాల్)పై 6–2, 6–1 స్కోర్‌తో గెలుపొందారు. కుషి సంతోష్(కర్ణాటక) ఇనికారెడ్డి (తెలంగాణ)పై 6–0, 6–2 స్కోర్‌తో గెలుపొందారు. అభయ (తెలంగాణ) వేదరాజు (తెలంగాణ)పై 6–3, 6–1 స్కోర్‌తో విజయం సాధించారు. అపూర్వ(తెలంగాణ) చరిత (తెలంగాణ)పై 6–1, 2–6, 6–1 స్కోర్‌తో గెలుపొందారు. అమూల్య(తెలంగాణ) సుకృత్ చాందిని(తమిళనాడు)పై 6–3, 6–4 స్కోర్‌తో గెలిచారు. రిధి(తెలంగాణ) వైష్ణవి(తమిళనాడు)పై 6–2,6–1 స్కోర్‌తో గెలుపొందారు.

బాలుర విభాగంలో విజేతలు

అర్జున్ (తమిళనాడు) అనంతమణి (ఆంధ్రప్రదేశ్)పై 6–2,5–7,6–1 స్కోర్‌తో విజయం సాధించారు. తారకేష్(తమిళనాడు) కుహల్ (న్యూఢిల్లీ)పై 6–3, 6–1 స్కోర్‌తో గెలుపొందారు. రూపేష్‌కుమార్ (కర్ణాటక) సిద్ధార్థ శ్రీనివాస్(తెలంగాణ)పై 6–4,6–1 స్కోర్‌తో గెలుపొందారు.

చిందేసిన మందు బాబులు!

▶మొదటిపేజీ తరువాయి

మద్యాన్ని అమ్ముకోవచ్చునని, బార్ అండ్ రెస్టారెంట్‌లకు అర్ధరాత్రి దాటిన తరువాత ఒంటి గంట వరకూ అందులో తాగితందనాలు ఆడుకోవచ్చునంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో నూతన సంవత్సరం పేరుతో మద్యం ప్రియులు కావాల్సనంత తాగి.. చిందులేశారు. గత ఏడాది నూతన సంవత్సరం రోజు కంటే..ఈసారి మద్యం వ్యాపారం ఎక్కువ జరిగిందని సంబంధితే వ్యాపారులే చెబుతున్నారు. మద్యం దుకాణాలు యథేచ్ఛగా తెరచి ఉన్నా పట్టించుకోని పోలీసులు.. చిరు వ్యాపారులపై మాత్రం ప్రతాపం చూపించారు. ఆదివారం రాత్రి పది గంటల నుంచి చిరు వ్యాపారులకు చెందిన దుకాణాలను మూయించారు.



ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత కూడా తెరచిఉన్న శ్రీకాకుళంలోని ఓ మద్యం దుకాణం


పిల్లా సుబ్బారావు (ఫైల్)

బ్రెయిన్ స్ట్రోక్‌తో కానిస్టేబుల్ మృతి

- డీపీటీసీలో ఘటన
- ఆధారం కోల్పోయిన మృతుని కుటుంబం
- వల్లభరావుపేటలో విషాదం

రణస్థలం/శ్రీకాకుళం రూరల్:

మండలంలోని వల్లభరావుపేట గ్రామానికి చెందిన ట్రైనీ సివిల్ కానిస్టేబుల్ పిల్లా సుబ్బారావు (23) బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. 2017 జనవరిలో విశాఖపట్నం జిల్లాకు సివిల్ కానిస్టేబుల్‌కు ఎంపికయ్యాడు. శ్రీకాకుళంలోని తండేవలసలో ఉన్న జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నాడు. ఆదివారం సాయంత్రం వరకు పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ పొందారు. తర్వాత అర్ధరాత్రి వరకు తోటి స్నేహితులతో సందడిగా గడిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. సోమవారం ఉదయం 4 గంటల సమయంలో హైబీపీ ఒక్కసారిగా రావడంతో తోటి స్నేహితులు వెంటనే రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. రిమ్స్ వైద్యులు పరిశీలించాక తలంతా ఓ రంగులోకి మారిపోయిందని, మెదడులో నరాలు కదలికలు లేక రక్తం గడ్డకట్టినట్టుగా గుర్తించారు. వెంటనే బ్రెయిన్ ఆపరేషన్ చేసేందుకు జెమ్స్, కిమ్స్ వైద్యులను సంప్రదించారు. ఆ ఆపరేషన్ చేసేందుకు సౌకర్యాలు లేకపోవడంతో వెంటనే ఉన్నత వైద్యుల సలహాలు మేరకు విశాఖపట్నంలోని అత్యున్నతమైన ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్‌ను సిద్ధం చేస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. హైబీపీ వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మృతి చెందాడు. వెంటనే మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మంగళవారం ఉదయం పోలీసు లాంఛనాలతో మృతదేహానికి అంత్యక్రియలు చేస్తామని జె.ఆర్.పురం ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

గ్రూప్స్‌లో ఉద్యోగమే లక్ష్యంగా సాధన

ఇదిలావుండగా సుబ్బారావు గ్రూప్స్‌లో ఉద్యోగం సాధించే దిశగా హైదరాబాద్‌లో ఓ శిక్షణ సంస్థలో కొన్ని నెలలు శిక్షణ తీసుకున్నాడు. ఆ ఉద్యోగంలో అర్హత సాధించకపోవడం, తర్వాత వీఆర్‌వో ఉద్యోగంలో కూడా అనుకున్న మార్కులు రాకపోవడంతో మనస్తాపం చెందినట్టు తోటి మిత్రులు తెలిపారు. ప్రతీసారి ఈ విషయాలనే తలచుకొని ఏదో కోల్పోయినట్టు దిగాలుగా ఉండడం, ఎక్కువగా ఆలోచించడం, ఎవరితో మాట్లాడకపోవడం చేసేవాడని తోటి ట్రైనీలు చెబుతున్నారు. అతిగా ఆలోచించడం వల్లే మెదడు మరింత వత్తిడికి గురైనట్టు వైద్యులు గుర్తించారు. రిమ్స్ ఆస్పత్రిలో చేరినప్పుడే బీపీని పరిశీలించగా 100/180 ఉన్నట్టు వైద్యులు గుర్తించారు.


విలపిస్తున్న మృతుని కుటుంబసభ్యులు

దిక్కు కోల్పోయిన కుటుంబం

పిల్లా సుబ్బారావు మృతితో వల్లభరావుపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వ్యవసాయం పైనే ఆధారపడిన కుటుంబానికి సుబ్బారావుకు ఉద్యోగం రావడంతో ఆధారం దొరికిందని సంబర పడిపోయారు. అయితే ఏడాదిలోపే ఇలా జరగడంతో కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి తవిటినాయుడు, తల్లి అనసూయమ్మ కాయకష్టం చేసి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తెను చదివించారు. వీరిలో చిన్నవాడైన సుబ్బారావు మృతితో కుటుంబం ఆధారం కోల్పోయింది. మమ్మల్ని ఆదుకోవాలని జిల్లా ఎస్పీ సి.ఎం.త్రివిక్రమవర్మకు మృతుని కుటుంబ సభ్యులు కోరారు.

తల్లడిల్లిపోయిన ఏఎస్పీ

విషయం తెలుసుకున్న ఏఎస్పీ పనసారెడ్డి వెంటనే రిమ్స్‌కు చేరుకున్నారు. అయితే కుమారుడు మృతదేహాన్ని చూసి తండ్రి తవిటినాయుడు బోరునా విలపించాడు. అక్కడే వైద్యులతో మాట్లాడుతున్న ఏఎస్పీ ఆయన్ను చూసి ఒక్కసారిగా తల్లడిల్లిపోయారు. ఎలా ఓదార్చాలో తెలియక కాసేపు ఉద్వేగంకు గురయ్యారు. కొత్త సంవత్సరంతో దేవుడు మాకు ఇలాంటి కడుపుకోతను మిగిల్చాడంటూ కుటుంబీకులంతా గుండెలవిసేలా విలపించారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


జిల్లా ఎస్పీకి ఆవేదన తెలియజేస్తున్న కుటుంబ సభ్యులు

గాయాలపాలైన మహిళ మృతి

రేగిడి: వావిలవలస గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త బత్తుల జానకమ్మ ఆదివారం రాత్రి మృతి చెందిందని ఎస్సై జి.భాస్కరరావు సోమవారం తెలిపారు. గత నెల 27న వేకువజామున ఇంటి వద్ద చలిమంట కాస్తు ప్రమాదశాత్తు అగ్నిప్రమాదానికి గురై గాయాలపాలైన విషయం విదితమే. ఈమె విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిందని ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె మృతిపట్ల రాజాం సీడీపీఓ వసుందరాదేవి, సూపర్‌వైజర్ జె.జ్ఞానమ్మ, సర్పంచ్ ముయిద ప్రసన్నలక్ష్మి సంపతాపం వ్యక్తం చేశారు.

మలేరియాతో బాలిక మృతి

మందస: బుడార్సింగి పంచాయతీ నర్సింగపురం గ్రామానికి చెందిన నిమ్మల దీపిక(5) మలేరియా వ్యాధితో సోమవారం మరణించింది. గత మూడు రోజులుగా దీపిక జ్వరంతో బాధపడుతోంది. తల్లిదండ్రులు మోహిని, సుభాష్‌లు పలాసలో వైద్యం చేయించిన అనంతరం తగ్గకపోవడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అయినా, ఫలితం లేకపోయింది. మలేరియాతో దీపిక మరణించిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. మహల్పడ అంగన్‌వాడీ కేంద్రంలో దీపిక చదువుతోంది. గిరిజన ప్రాంతాల్లో వైద్యం సరిగ్గా అందకపోవడంతోనే మలేరియా మరణాలు జరుగుతున్నాయని నర్సింగపురం గ్రామానికి చెందిన గిరిజనులు ఆరోపిస్తున్నారు.


మలేరియాతో మరణించిన గిరిజన బాలిక దీపిక

బస్సును ఢీకొన్న లారీ

- ఆరుగురికి గాయాలు


త్రినాధ


గాయపడిన కండక్టర్ లావణ్య

పూసపాటిరేగ: మండల కేంద్ర సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. తిప్పలవలస నుంచి పూసపాటిరేగ వైపు వస్తున్న బస్సు బలభద్రుని మిల్లు వద్ద మలుపు తిరుగుతుండగా, శ్రీకాకుళం నుంచి విశాఖవైపు వెళ్తున్న లారీ వెనుకవైపు నుంచి బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న కండక్టర్ లావణ్యతో పాటు రోడ్డు పక్కన వెళ్తున్న గొల్లపేటకు చెందిన గడిదేశి అశిరోడు, గడిదేశి సూరమ్మ, గడిదేశి రమాదేవి, రాములు, పూసపాటిరేగకు చెందిన త్రినాధ గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. పూసపాటిరేగ ఎస్సై జి.కళాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గాయపడిన అశిరోడు, రమాదేవి, సూరమ్మ

బైక్ ఢీకొని ఉప్పు రైతు మృతి

సంతబొమ్మాళి: సీతానగరం గ్రామానికి చెందిన బచ్చల దానయ్య(58) అనే ఉప్పు రైతు బైక్ ఢీ కొనడంతో మృతి చెందాడు. ఎప్పటిలాగే ఉప్పు మడుల్లో పని చేసుకుంటూ సోమవారం సాయంత్రం వేళ ఇంటికి తిరిగి వస్తుండగా సీతానగరం ముసలికాన వద్ద ప్రమాదం జరిగింది. భావనపాడు నుంచి టెక్కలి వెళుతున్న ద్విచక్ర వాహనం ఇతడిని బలంగా ఢీకొనడంతో గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం టెక్కలి ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే బైక్ ఢీకొన్న వ్యక్తి టెక్కలి గ్రామానికి చెందిన వాడని, ఇంకా వివరాలు కోసం దర్యాప్తు చేస్తున్నామని నౌపడ ఎస్ఐ సింహాచలం తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

నాలుగు పూరిళ్లు దగ్ధం


చెలరేగుతున్న మంటలు


కాలిపోయిన ఇళ్లు

పొందూరు: తాడివలస గ్రామంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగిళ్లు అగ్నికి ఆహుతైయ్యాయి. వంట పాత్రలు, బట్టలు, సామాన్లు బూడిదైపోయాయి. తమ్మినేని ముకుందరావు, తమ్మినేని గంగమ్మ, మెట్ట జయభారతి, పైడి అన్నపూర్ణకు చెందిన పూరిళ్లు దగ్ధమయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. మంటలు ఎలా చెలరేగాయో, ఎటువైపు నుంచి వచ్చాయో తెలియలేదు. స్థానిక ఆర్ఐ ఈశ్వరరావు, వీఆర్‌ఓ రామ్మూర్తినాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. నష్టం అంచనా వేసి వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం తరపున సాయం అందిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

హత్య కేసులో వ్యక్తి అరెస్టు

రాజాం సిటీ: రాజాం పట్టణంలో రెండు రోజుల కిందట జరిగిన హత్యకు సంబంధించి మృతుని తండ్రి కె.సీతంనాయుడును సోమవారం అరెస్టు చేశామని సీఐ ఎన్.వేణుగోపాలనాయుడు తెలిపారు. నగరపంచాయతీ పరిధి నవ్వనగర్‌లో నివాసం ఉంటున్న కలిపిండి సీతంనాయుడు తన కుమారుడు శ్రీకాంత్‌నాయుడును దారుణంగా హత్యచేసిన సంఘటన పాఠకులకు విదితమే. ఈ సంఘటనలో నిందితుడైన సీతంనాయుడుపై దర్యాప్తు నిర్వహించగా అతడు తప్పు ఒప్పుకోవడంతో అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

టైం టేబుల్

శ్రీకాకుళంరోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకల వివరాలు

శ్రీకాకుళం రోడ్ నుంచి విశాఖ(అప్ లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

ట్రెయిన్ నం.	ట్రెయిన్ పేరు	స్టేషన్	రాక	పోక
18447	హిరాఖాండ్	భువనేశ్వర్–కొరాపుట్	1.02	1.04
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా–హైదరాబాద్	1.20	1.22
78533	డిఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	6.20	06.25
12863	యశ్వంతపూర్	హౌరా–యశ్వంత్‌పూర్	8.13	8.15
58525	పాసింజర్	పలాస–విశాఖ	10.25	10.30
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు	10.25	10.27
12839	మెయిల్	హౌరా–చెన్నై	11.35	11.37
18411	ఇంటర్ సీటీ	భువనేశ్వర్–విశాఖ	12.32	12.34
17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్–సికింద్రాబాద్	13.38	13.40
67293	ఈఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	14.00	14.05
58505	గుణుపూర్ పాసింజర్	గుణుపూర్–విశాఖ	18.15	18.20
12703	ఫలక్‌నుమా	హౌరా–సికింద్రాబాద్	19.00	19.02
17479	జనత	పూరి–తిరుపతి	19.40	19.45
11020	కోణార్క్	భువనేశ్వర్–ముంబాయి	20.10	20.12

శ్రీకాకుళం రోడ్ నుంచి పలాస(డౌన్‌లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

ట్రెయిన్ నం.	ట్రెయిన్ పేరు	స్టేషన్	రాక	పోక
18448	హిరాఖండ్	కోరాపుట్–భువనేశ్వర్	1.50	1.52
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్–హౌరా	1.55	1.57
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్–హౌరా	5.45	5.47
17480	జనతా	తిరుపతి–పూరి	7.32	7.37
58506	గుణుపూర్	విశాఖ–గుణుపూర్	9.20	9.25
17016	విశాఖ	సికింద్రాబాద్–భువనేశ్వర్	9.42	9.45
67294	ఈఎంయూ పాసింజర్	విశాఖ–పలాస	10.30	10.35
58526	పాసింజర్	విశాఖ–పలాస	14.35	14.40
12840	మెయిల్	చెన్నై–హౌరా	15.18	15.20
18464	ప్రశాంతి	బెంగళూరు–భువనేశ్వర్	15.48	15.50
18412	ఇంటర్‌సీటీ	విశాఖ–భువనేశ్వర్	17.30	17.35
12864	యశ్వంత్‌పూర్	యర్నాకులం–హౌరా	18.05	18.07
78534	డీఎంయూపాసింజర్	విశాఖ–పలాస	21.15	21.20
11019	కోణార్క్	ముంబాయి–భువనేశ్వర్	23.13	23.15

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళ పాదపద్మారాధన

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి మంగళవారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాద పంపిణీ. • 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సూర్యనమస్కారాల సేవ.
- 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శత నామ పూజలు. • స్వామివారి పంచాయతన దేవతలైన ఆంజనేయస్వామికి సింధూర సేవ, తోమాల సేవ, క్షీరాభిషేకం. • నాగమిథునుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు. • మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. • 12:30 గంటలకు మహారాజభోగం.
- 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ. • సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహాహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి మంగళవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం.
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.


సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం • మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ.1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాభోదిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం

బంగారం(24సి. 10గ్రా.)	30,320–00
బంగారం(22సి. 10గ్రా.)	28,200–00
వెండి (కిలో)	39,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 360.00
విజయనగరం	రూ. 364.00
శ్రీకాకుళం	రూ. 364.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
27.5°	18.8°

నేడు: బలమైన గాలులు వీస్తాయి. ఉదయం చల్లగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్ఠం 27డి. కనిష్ఠం: 18డి.

రేపు : బలమైన గాలులు వీయవచ్చు. ఉదయం చలిగా, మధ్యాహ్నం పొడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్ఠం 29డి. కనిష్ఠం: 18డి.

గురువారం: తేలికపాటి గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్నం పొడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్ఠం: 29డి. కనిష్ఠం : 16డి.

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్ట్రీన్ ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

వేడుకగా కొత్త ఏడాదికి స్వాగతం

శ్రీకాకుళం రూరల్:

వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్వగృహం వద్ద కొత్త సంవత్సరం వేళ పండగ వాతావరణం నెలకొంది. ఉదయం ఆరు గంటల నుంచే కార్యకర్తలు, అభిమానులు ఆయన ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మ ధ్యాహ్నం రెండు గంటల వరకు శుభాకాంక్షల కార్యక్ర మం కొన సాగడం విశేషం. రాకపోకలకు రెండు మార్గాలు ఉంచినా రద్దీ కొనసాగింది.

ఈ సందర్భంగా ధర్మాన ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. జిల్లా కేంద్రం నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలువురు నేతలు కూడా ధర్మానను విష్ చేయడానికి వచ్చారు. వచ్చిన వారందరికీ క్యాలెండర్లను అందించారు. ధర్మాన అనుచరులు, పార్టీ కార్యకర్తలు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

'సంస్థ పరిరక్షణకు కృషి'

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేసే కార్మికులకు కొత్త సంవత్సరం మరింత ఆశాజనకంగా ఉండాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ చీఫ్ అడ్వయిజర్ ఎస్.అప్పారావు, నెక్ రీజియన్ చీఫ్ అడ్వయిజర్ కొర్లాం గణేశ్వరరావులు అన్నారు. నూతన సంవత్సర వే డుకల కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళంలోని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో సోమవారం యూనియన్ ప్రతినిధులు నూతన సంవత్సర కేక్ కట్ చేసి కార్మికులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఆర్టీసీ లాభాల బాట పట్టాలని, అందుకోసం కార్మికులుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ జోనల్ జాయింట్ సెక్రటరీ ఎం.ఆటకేశం, నెక్ రీజియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ శర్మ, శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు జి.త్రినాథ్, ఎస్.వి.రమణ, కె.బాబూరావు, పి.రమేష్, కె.శంకరరావు(సుమన్) పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: బాస్కెట్ బాల్, సపక్ తక్రా టీమ్‌తో ధర్మాన

'మీ అందరి ఆశీర్వాదంతోనే పునర్జన్మ'

గార: మీ అందరి ఆశీర్వాదంతోనే హత్యాయత్నం నుంచి బయటపడి పునర్జన్మ లభించిందని, ఈ జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే కేటాయిస్తానని వైఎస్సార్ సీపీ నాయకుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బరాటం రామశేషు అన్నారు. సోమవారం ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ అభిమానులు, మహిళలనుద్దేశించి ఉద్వేగభరితంగా మాట్లాడారు. చిన్న వయసు అయినా పెద్దల నుంచి యువత వరకు చూపిన అభిమానమే తనకు శ్రీరామరక్షగా నిలిచిందన్నారు. ఇంతపెద్ద కుటుంబం నుంచి దూరం చేసేందుకు చూసిన వారిని ఆ దేవుడు క్షమించడన్నారు. శ్రీకూర్మం పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. వందలాదిగా తరలివచ్చిన అభిమానులను చూసి తన బాధ్యత పెరిగిందన్నారు. ముందుగా కూర్మనాథుడిని, గ్రామదేవత మోహినీ భద్రాంబికా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



శ్రీకాకుళం రూరల్:విషెస్ చెబుతున్న హనుమంతు కృష్ణ



శ్రీకాకుళం రూరల్: ధర్మానకు శుభాకాంక్షలు చెప్పేందుకు క్యూ కట్టిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



గార: రామశేషుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ అభిమానులు

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

గార:

అంపోలు పంచాయతీ ఆడవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోమవారం విజ్ఞాన విహార యాత్ర నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు భోగెల ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ యాత్రలో పాల్గొన్నారు. అరసవల్లి సూర్యనారాయణ దేవాలయం, కలెక్టర్ కార్యాలయం, నాగావళి నది, రివర్‌వ్యూ పార్కు తదితర ప్రాంతాలను సందర్శించారు.

ఈ ప్రాంతాలను సందర్శించడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల చారిత్రక ప్రదేశాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

ఉత్సాహంగా జోనల్ స్థాయి చెస్ టోర్నీ

శ్రీకాకుళం న్యూకాలనీ: జోనల్ స్థాయి ఆహ్వానపు చెస్ టోర్నీ సోమవారం ఉత్సాహంగా సాగింది. శ్రీకాకుళం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పీఎన్ కాలనీలో శ్రీ గురుకుల్ చెస్ అకాడమీ కేంద్రంలో జరిగిన ఈ పోటీల్లో 10 మంది రేటెడ్ ప్లేయర్లతోపాటు మొత్తం 24 మంది పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఇందులో శ్రీకాకుళానికి చెందిన ఎం.లక్ష్మణ్ మరోసారి జయకేతం ఎగురవేశారు. ఈయన ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర చెస్ పోటీల్లో విజయభేరి మోగించిన విషయం తెలిసిందే. అనంతరం క్రీడాకారులతో కలిపి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సనపల భీమారావు, పి.మురళి తదితరులు విజేలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకేష్, గిరిబాబు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేత లక్ష్మణ్‌కు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



బహుమతులు పొందిన విద్యార్థులు

శ్రీకాకుళం: గత నెల 24వ తేదీన స్థానిక అభ్యుదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జనరల్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ఎస్.శశాంత్ (శ్రీచైతన్య జూనియర్ కళాశాల, శ్రీకాకుళం), పి.కిరణ్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల, కింతలి), ఆర్.మోహన్‌బాబు (నారాయణ జూనియర్ కళాశాల, శ్రీకాకుళం)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి సోమవారం కళాశాలలో వరుసగా రూ.10,000, రూ. 5,000 రూ. 2,500లు నగదు బహుమతులు కళాశాల కరస్పాండెంట్ పి. భూషణదేవ్ అందించారు. అలాగే ఏడుగురు విద్యార్థులకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. విద్యార్థులకు బహుమతులతోపాటు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమలో కళాశాల డైరెక్టర్ ఎం. శంకరరావు, ప్రిన్సిపాల్ ఎంఎం రెహ్మాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో బొల్లినేని భాస్కరరావు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: కిమ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ బొల్లినేని భాస్కరరావు జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక కిమ్స్, జెమ్స్ ఆస్పత్రిలో జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ గూడెన సోమేశ్వరరావు, డాక్టర్ అన్నెపు శివప్రసాద్‌లు కలిసి కేక్‌ను కట్ చేశారు. రోగులకు మిఠాయిలను పంచిపెట్టారు. దీనికితోడు నూతన సంవత్సరం వేడుకలు కూడా కలిసివచ్చాయి. కార్యక్రమంలో వైద్యులు దుంపల హరిప్రసాద్, పైడి మురళీధర్, అన్నాజీరావు, సూపరింటెండెంట్ పీఆర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

గార: ప్రజాస్వామ్యంలో ఓ అద్వితీయమైన సాధనం సమాచార హక్కు చట్టమని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక ప్రతినిధి జె.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పోర్టు కళింగపట్నంలోని పాఠశాలలో దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిజాలు వెలికితీసేందుకు అవసరమైన సమాచారాన్ని తెల్ల రేషన్ కార్డు జిరాక్సు ద్వారా ఉచితంగా పొందే వీలుందన్నారు. సమాచారం ఇవ్వని అధికారులు కోర్టుకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. దీనిపై గ్రామంలో 51 మంది సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సాందీపని విద్యాలయ ప్రిన్సిపాల్ మావుడూరి రవికుమార్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

జీవాలపై చలి పంజా




టీకాలు వేస్తున్న దృశ్యం (ఇన్‌సెట్లో) ఆర్.శంకరరావు, పశువైద్యాధికారి

సీతంపేట:

చలి తీవ్రత అధికమవుతున్న తరుణంలో జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని దోనుబాయి పశు వైద్యాధికారి రాజాం శంకరరావు తెలిపారు. ముఖ్యంగా మసూచి, గాలికుంటు వ్యాధి వంటివి పొంచి ఉన్నాయన్నారు. వీటిపై అప్రమత్తంగా లేకపోతే జీవాలకు ప్రాణహాని తప్పదని హెచ్చరిస్తున్నారు.

1. మసూచి: బొబ్బ, అమ్మతల్లి, అమ్మోరు అని అంటారు. వైరస్‌తో పాటు కలుషితమైన మేత, నీరు, గాలి ద్వారా సోకుతుంది.

లక్షణాలు: జ్వరం 106 డిగ్రీల నుంచి 108 డిగ్రీల వరకు ఉంటుంది. తొడ, తోక కింది భాగాల్లో, పెదవులు, కనురెప్పలు, జననేంద్రియాలలో పొక్కులు ఏర్పడతాయి. నోటి నుంచి చొంగ, ముక్కు నుంచి చీమిడి కారుతుంది. కళ్ల నుంచి నీరు, ముక్కు నుంచి చీము కారుతుంది. శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడతాయి. చూడి జీవాలు ఈడుసుకోని పోతాయి.

చికిత్స: బొబ్బలకు హిమాక్స్, వేప నూనె పూయాలి. యాంటి హిస్టమైన్ ఇంజక్షన్లు 3 నుంచి 5 రోజులు చేయాలి.

నివారణ: ప్రతి సంవత్సరం నవంబర్‌లో టీకాలు వేయించాలి.

2. గాలికుంటు వ్యాధి: నోటిగాళ్లు, కాళ్లగాళ్లు అని అంటారు. సంవత్సరంలో ఎప్పుడైనా, నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఎక్కువగా సోకుతుంది. వైరస్ వల్ల గాలి, శ్వాస ద్వారా సోకుతుంది.

లక్షణాలు: జ్వరం, చొంగ, నోటిలో, కాలిగిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయి. ఈ వ్యాధి సోకితే జీవాలు మేత మేయవు, కుంటుతుంటాయి.

చికిత్స: యాంటీబయాటిక్స్ 3 నుంచి 5 రోజులు వాడాలి. ఒక శాతం పోటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో పుండ్లను శుభ్రం చేసి నోటి పుండ్లకు బోరోగ్లిజరిన్, కాలిపుండ్లకు జింక్ ఆయింట్ మెంట్ పూయాలి.

నివారణ: మార్చిలో టీకాలు వేయించాలి.

3.మూతిపుండ్ల వ్యాధి (కంటేజియస్ ఎక్తిమా): వైరస్ ద్వారా చలికాలంలో ఎక్కువగా సోకుతుంది.

లక్షణాలు: ముక్కు రంధ్రాల చూట్టూ ఎర్రగా పొక్కులు ఏర్పడతాయి. పెదవులు కలిసే చోట ఎర్రగా మారి, నలటి పొక్కులు ఏర్పడతాయి.

చికిత్స: యాంటీబయాటిక్ 3–5 రోజులు వాడాలి. 2 శాతం బోరోగ్లిజరిగ్ నోటికి పూయాలి.

4. కంటేజియస్ కేప్రయిన్ ప్లూరో న్యూమోనియా: మేకల్లో మైకోప్లాస్మా ద్వారా చలి కాలంలో సోకుతుంది.

లక్షణాలు: జ్వరం, నొప్పితో కూడిన పొడి దగ్గు, శ్వాస కష్టమవడం, చొంగ, ముక్కు నుంచి స్రావాలు విడుదలవుతాయి.

చికిత్స:యాంటీబయాటిక్స్, యాంటి హిస్టమైన్ ఇంజక్షన్లు చేయాలి.

శ్రీశైల మల్లన్నకు భారీ తలపాగా

- తయారీలో దేవరవలస చేనేత కార్మికులు

జి.సిగడాం:

శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామికి 365 మీటర్ల పొడవైన భారీ తలపాగా తయారు చేస్తున్నారు మండలంలోని దేవరవలస గ్రామానికి చెందిన చేనేత కార్మికులు. ఇందుకు సంబంధించిన పనులను సోమవారం ప్రారంభించామని చేనేతసంఘం సభ్యులు ఆకాశం అదినారాయణ, చప్పటి వీర్రాజు, చప్పటి శ్రీనివాసారావు,సూర్యారావు, అంకం సత్యారావు, బుట్ట లక్ష్మణరావు, నల్లా రాజు, తదితరులు తెలిపారు. శివరాత్రికి దీనిని తయారుచేసి స్వామివారికి అందిస్తామన్నారు.



మల్లన్న తలపాగాకు నూళ్లు సిద్ధం చేస్తున్న కార్మికులు

4న గిరిజన మహిళలకు ఇంటర్వ్యూలు

పాతపట్నం: మండలంలోని లాబరలో నూతనంగా ప్రారంభించనున్న శ్రీలక్ష్మి టెక్స్‌టైల్స్‌లో పనిచేసేందుకు గిరిజన మహిళా అభ్యర్థులకు ఈ నెల 4వ తేదీ ఉదయం పది గంటలకు పాతపట్నం వైటీసీలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీతంపేట ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గిరిజన మహిళలు మాత్రమే అర్హులని సూచించారు. నెలకు రూ.3 నుంచి రూ.4 వేల జీతం, రాయితీపై మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు.

సైకిల్‌పై షిర్డీ యాత్ర

రణస్థలం: మండలంలోని కోష్ట గ్రామానికి చెందిన పి.సాయిరాం మహారాష్ట్రలోని షిర్డీకి సైకిల్‌పై సోమవారం బయలుదేరి వెళ్లారు. రోజుకు 70 కిలోమీటర్ల చొప్పున సుమారు 1400 కిలోమీటర్లు ఈ యాత్ర జరుగుతుందన్నారు. షిర్డీ సాయి బాబా దర్శనార్థం సైకిల్‌పై యాత్ర చేస్తున్నానని తెలిపారు. యాత్ర దిగ్విజయం కావాలని కోష్టవాసులు ఆకాక్షించారు.



షిర్డీ యాత్రకు బయలు దేరుతున్న సాయిరాం

వంశధారకు నక్షత్ర హారతి

జలుమూరు: పవిత్ర ధనుర్మాసం సోమవారం సందర్భంగా దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగం పుణ్యక్షేత్రంలో వంశధార నదికి దేవాదాయశాఖ, అర్చకులు నక్షత్ర హారతి ఇచ్చారు. ముందుగా గణపతి పూజ తో వీటిని ప్రారంభించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత వేద మంత్రోచ్ఛరణల మధ్య మంత్రపుష్పం పఠించారు. అనంతరం నక్షత్ర హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు నారాయణమూర్తి, శ్రీకృష్ణ, సింహాచలం, శివాజీతోపాటు పలువురు భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

5న జాబ్ మేళా

నరసన్నపేట: ఏపీ స్టేట్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఈ నెల 5న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. మహీంద్రా, అపోలో ఫార్మసీ, రెడ్డీస్ ల్యాబ్‌తో పాటు పలు కంపెనీల నుంచి ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని అన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగ యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. అభ్యర్థులు ముందుగా ఏపీ ఎస్ఎస్‌డీసీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని, అడ్మిట్ కార్డు తప్పనిసరిగా పొందాలని సూచించారు.

ఫార్మా శిక్షణకు ఎంపికలు రేపు

నరసన్నపేట:

విశాఖకు చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఫార్మా కంపెనీలకు శిక్షణ, ఉద్యోగాల కోసం స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాల్లో ఈ నెల 3 వతేదీన (బుధవారం) ఎంపికలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మోహన్‌దాస్ తెలిపారు. దీంట్లో ఎంపికైన అభ్యర్థులకు 35 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీలో ఉద్యోగం లభిస్తుందన్నారు. శిక్షణ సమయంలో భోజన వసతి ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, కులధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటో తీసుకు రావాలని తెలిపారు.

అడ్రస్ లేని బతుకు


కొత్తూరు మండలంలో ఉన్న హిరమండలంకు చెందిన గదవపేట నిర్వాసితుల పునరావాసకాలనీ

- వంశధార నిర్వాసితులకు చిరునామా కరువు
- 'జన్మభూమి-మాఊరు' సభలకు ఎక్కడ హాజరు కావాలో తెలియని వైనం
- పట్టించుకోని ప్రభుత్వం

కొత్తూరు:

వంశధార నిర్వాసితులకు ఇప్పుడున్న సమస్యలతో పాటు చిరునామా సమస్య వచ్చిపడింది. రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ఉన్న గ్రామాలను విడిచిపెట్టి వేర్వేరు ప్రాంతాల్లో వీరు స్థిరపడ్డారు. దీంతో వీరికి ఇంకా సరైన చిరునామా లేకుండాపోయింది. ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో వీరు ఎక్కడ హాజరు కావాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. వంశధార రిజర్వాయర్ నిర్మాణం దగ్గరపడుతుండడంతో నిర్వాసిత గ్రామాలను ప్రభుత్వం ఇటీవల నిర్ధాక్షణ్యంగా నేలమట్టం చేసింది. పునరావాస కాలనీలకు కొంత మందిని పంపించగా, మరి కొంతమందికి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసుకోవాలని రూ. 5 లక్షలు చొప్పున వారి మోహాన్న కొట్టి గ్రామాల నుంచి వెల్లగొట్టింది. దీంతో వంశధార రిజర్వాయర్‌లోని 19 ముంపు గ్రామాల్లో ఉన్న సుమారు 7000 నిర్వాసిత కుటుంబాలు ఇళ్లు ఖాళీ చేసి మొర్రోమంటూ వేర్వేరు చోట్లకు వెళ్లిపోయారు. ఎల్‌ఎన్‌పేట, హిరమండలం, సరుబుజ్జిలి, ఆమదాలవలస, కొత్తూరు, సీతంపేట మండలాల్లో ఏర్పాటు చేసిన నిర్వాసిత కాలనీల్లోకి సుమారు 5 వేలు కుటుంబాలు వెళ్లిపోయాయి. మిగిలిన కుటుంబాలు ఎక్కడకు వెళ్లి నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయో ఎవరికీ తెలియదు. అయితే నిర్వాసిత గ్రామాలైన గార్లపాడు, చిన్నకొల్లివలస, ఇరపాడు, కృష్ణాపురం గ్రామాలకు చెందిన సుమారు 4 వేలు కుటుంబాలు ఒకేచోట పునరావాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరివి వేర్వేరు మండలాలు, వేర్వేరు గ్రామాలు అయినప్పటికీ అంతా ఒకే ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. మిగిలిన కుటుంబాలు దాదాపుగా పునరావాస కాలనీల్లోకి చేరారు.

దీంతో ఈ నిర్వాసిత కుటుంబాలకు చిరునామా సమస్య వచ్చిపడింది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' గ్రామ సభలు నిర్వహించనున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించే టూర్ ప్రొగ్రాం ఖరారు చేసింది. అయితే నేలమట్టం చేసిన నిర్వాసిత గ్రామ పంచాయతీలు పేర్లతోనే షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో నిర్వాసితులు ఎక్కడ నిర్వహించే గ్రామసభలో హాజరు కావాలన్నది ఆందోళన కలిగిస్తుంది. హిరమండలం మండలం దుగ్గపురం నిర్వాసిత గ్రామానికి చెందిన పది కుటుంబాలు కూడా ఒకచోట పునరావాసం ఏర్పాటుచేసుకోలేదు. ఈ గ్రామంలో సుమారు 500 కుటుంబాలు ఉన్నా, వీరంతా కొత్తూరు, హిరమండలం, సరుబుజ్జిలి, ఎల్‌ఎన్‌పేటతో పాటు పలు మండలాల్లో పునరావాస కాలనీలతో పాటు స్వంతంగా ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి స్థిరపడుతున్నారు. మూడు మండలాల్లోని 14 నిర్వాసిత గ్రామాల్లోని ప్రజల పరిస్థితి ఇదే విధంగా ఉంది. గతంలో ఉన్న ఈ గ్రామ పంచాయతీలు ఎక్కడ పాలన చేస్తున్నాయో, లేక రద్దు అయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది. పింఛన్లు, రేషన్ కార్డులతో పాటు సంక్షేమ పథకాల మంజూరు కోసం ఏ గ్రామం, ఏ పంచాయతీ అని రాయాలో తెలియని దుస్థితిలో వేర్వేరు చోట్ల ఉన్న నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయి.

విద్యార్థులు, ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్నవారు కూడా వారి చిరునామా ఎక్కడిది రాయాలన్నది తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి పునరావాస కాలనీల్లో చేరిన కుటుంబాలకు ముందుగా చిరునామా కల్పించాలని కొత్తూరు మండలంలో మెట్టూరు, గూనభద్ర, కర్లెమ్మ కాలనీలు వద్ద పునరావాసం ఏర్పాటుచేసుకున్న నిర్వాసితులు కోరుతున్నారు.

'జన్మభూమి'లో చోటేదీ?

- వంశధార నిర్వాసిత గ్రామాల్లో గ్రామ సభల షెడ్యూల్ ప్రకటించని సర్కార్


శ్యామలాపురం పునరావాస కాలనీ

హిరమండలం: వంశధార నిర్వాసిత పునరావాస కాలనీల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్‌ను ప్రకటించలేదు. ఇప్పటికే హిరమండలం మండలంలోని పాడలి, గార్లపాడు, తులగాం, దుగ్గపురం, చిన్నకొల్లివలస, పెద్దసంకిలి పంచాయతీలు నేలమట్టమవ్వగా... నిర్వాసితులు చెట్టుకొకరు, పుట్టకొకరుగా విడిపోయారు. మండలంలోని ఆరు పంచాయతీల పరిధిలో సుమారు 12 గ్రామాల నిర్వాసిత ప్రజలకు వేర్వేరు చోట్ల పునరావాస కాలనీలు కేటాయించారు. కొందరు ఇళ్ల స్థలాలకు బదులు నష్టపరిహారాలు తీసుకున్నారు. వారంతా ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. అయితే ఈ పునరావాస కాలనీల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించలేదు. పునరావాస కాలనీల్లో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు లేకపోవడం, వారి సమస్యలు పరిష్కరించకపోవడంతో ఇక్కడ సభలు పెట్టేందుకు ప్రభుత్వం సాహసం చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సభలు పెడితే ప్రజలు నిలదీస్తారేమోనన్న భయంతో వెనుకడుగు వేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అందుకే ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించి జన్మభూమి గ్రామ సభలను తప్పించిందన్న వ్యాఖ్యలున్నాయి.

షెడ్యూల్‌లో కాలనీలు గల్లంతు


పునరావాస కాలనీల పేర్లులేని జన్మభూమి షెడ్యూల్

ఎల్.ఎన్.పేట:

వంశధార పునరావాస కాలనీల్లో నివాసం ఉంటున్న నిర్వాసితుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హిరమండలం మండలంలోని తులగాం, పాడలి, దుగ్గపురం, చిన్నకొల్లివలస, గార్లపాడు తదితర గ్రామాలను ఖాళీ చేసి వచ్చిన నిర్వాసితులు ఎల్.ఎన్.పేట మండలంలోని మల్లికార్జునపురం, శ్యామలాపురం, తాయిమాంబాపురం, మోగుదువలస, జగన్నాథపురం ప్రాంతాల్లో పునరావాస కాలనీలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఈ కాలనీల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు షెడ్యూల్ కూడా విడుదల చేయలేదు. అటు హిరమండలం మండలం అధికారులు అక్కడ గ్రామాల్లేవని వదిలేయడం, ఎల్.ఎన్.పేట రికార్డుల్లో కొత్తగా వీరు చేరకపోవడంతో ఎవరూ వీరిని పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కలమట వెంకటరమణ స్పందించి పునరావాస కాలనీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధులకు కన్నం

- రాజాంలో రోడ్డుపై రోడ్డు నిర్మాణం


గతంలో నిర్మించిన రోడ్డు ఇదే


పాతరోడ్డుపై నిర్మిస్తున్న కొత్త రోడ్డు

రాజాం:

స్థానిక వేదలక్ష్మి థియేటర్ వద్ద రోడ్డుపై రోడ్డు వేస్తూ అధికారులు నిధులకు కన్నం వేస్తున్నారు. నగరపంచాయతీలో పాలక మండలి లేకపోవడం అధునుగా భావించిన అధికారులు విచ్చలవిడిగా నిధులు దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బాగున్న రోడ్డుపై మళ్లీ రోడ్డు నిర్మిస్తున్నారు. వేదలక్ష్మి థియేటర్ వద్ద వన్‌వే రోడ్డు నుంచి లచ్చయ్యపేటకు వెళ్లే 200 మీటర్ల పొడవు ఉన్న రహదారిని పునర్నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మించి మూడేళ్లు కూడా కాకమునుపే మళ్లీ రోడ్డు వేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నగరపంచాయతీలో సారధి, వాసవీ నగర్, మారుతీనగర్, డోలపేట, కొండంపేట తదితర గ్రామాల్లో రోడ్లులేక ప్రజలు అవస్థలు పడుతుండగా రోడ్లు ఉన్నచోట మళ్లీ రోడ్లు వేయడంపై నగరపంచాయతీ వాసులు మండిపడుతున్నారు. నగరపంచాయతీ అధికారులు స్పందించి రోడ్లులేని చోట నిర్మించి నిధులు సక్రమంగా వినియోగించడంతో పాటు నిధులు దుర్వినియోగాన్ని అరికట్టాలని కోరుతున్నారు.

నేటి నుంచి కుచ్ బెహర్ అండర్-19 క్రికెట్ మ్యాచ్

- తలపడనున్న ఆంధ్ర–గుజరాత్ జట్లు


డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ స్టేడియంలో సాధన చేస్తున్న ఆంధ్రా క్రీడాకారులు


సాధన చేస్తున్న గుజరాత్ క్రీడాకారులు

విజయనగరం మున్సిపాలిటీ:

డెంకాడ మండలం చింతలవలసలో డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ మైదానం మరో జాతీయ మ్యాచ్‌కు అతిథ్యం ఇవ్వనుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న కుచ్ బెహర్ అండర్–19 టోర్నీ చివరి మ్యాచ్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్–గుజరాత్ జట్లు తలపడనుండగా టోర్నీ మొత్తంలో ప్రతిభ కనబరుస్తున్న గుజరాత్ జట్టును విజయం ఊరిస్తోంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశాలున్నట్టు ఏసీఏ అధికారులు పేర్కొన్నారు. పాయింట్ల పట్టికలో వెనుకంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ జట్టు గెలిచినా ప్రయోజనం దక్కని పరిస్థితి. ఇరు జట్లు సోమవారం మైదానంలో ముమ్మర సాధన చేశాయి. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్‌కు అంపైర్లుగా గౌరవ్ వశిష్ట్, రవికుమార్, సత్రజిత్ లహిరి వ్యవహరించనున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.దేవవర్మ, ఉపాధ్యక్షుడు ఎం.వాసుదేవరాజు, ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ అధికారి జె.త్రినాథ్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు.



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టుకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్పసముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..




జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి





అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
్లో గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

లు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

సమాజ హితుడు



షార్ట్‌ఫిల్మ్ షూటింగ్‌లో పాల్గొన్న కళాకారులు



షార్ట్‌ఫిల్మ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్‌ఐ శ్రీనివాస్, తదితరులు

- రోడ్డు ప్రమాదాలపై అవగాహనకు దర్శకుడిగా మారిన ఎస్సై
- సామాజిక అంశంపై షార్ట్‌ఫిల్మ్ రూపకల్పన

కంచిలి: రోడ్డు ప్రమాదంలో పెద్దదిక్కు చనిపోతే ఆ కుటుంబం మొత్తం వీధినపడుతుంది. చేతికందొచ్చిన కొడుకు దుర్మరణం పాలైతే ఆ తల్లిదండ్రుల పుత్రశోకమే మిగులుతుంది! డ్రైవింగ్‌లో అవగాహన లేకపోవడమో, వాహనం నడిపే సమయంలో నిర్లక్ష్యమో గానీ రెప్పపాటులో జీవితాలు తల్లకిందులవుతున్నాయి. వీటన్నింటినీ దగ్గర నుంచి చూసిన ఆయన గుండె చలించిపోయింది. ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు షార్ట్‌ఫిల్మ్‌ను వేదికగా చేసుకున్నారో ఎస్సై! డైరెక్టర్‌గా తనకు ఉన్న అనుభవంతో సామాజిక అంశాన్ని కథా వస్తువుగా ఎంచుకుని.. షార్ట్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నారు.

ప్రమాద ప్రాంతాల్లోనే షూటింగ్

బతుకు తెరువు కోసం ఉద్యోగానికి వెళ్లిన యజమాని, ఉదయాన్నే స్కూలుకెళ్లిన విద్యార్థి, కూలీ చేసుకోవడానికి ఇతర ప్రాంతానికి వెళ్లిన వాళ్లు తిరిగి ఇంటి కొచ్చే వరకు.. ఇంట్లో మిగిలిన వాళ్లు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడాల్సిన రోజులివి. రోడ్డు ప్రమాదాల నివారణకు కంచిలి ఎస్‌ఐ ఇ.శ్రీనివాస్ తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. షార్ట్‌ఫిల్మ్‌ను రూపొందించి పోలీస్‌శాఖ ద్వారా విడుదల చేయించేందుకు శ్రమిస్తున్నారు. దీనిని కంచిలి మండలంతోపాటు ఉద్దాన ప్రాంతంలో, జిల్లాలోని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవించే కూడళ్లలో తెరకెక్కిస్తున్నారు. స్థానికంగా ఉన్న కళాకారుల సాయంతో తనకున్న అనుభవంతో ముందుకెళుతున్నారు.

కథ.. స్క్రీన్‌ప్లే.. దర్శకత్వం

ఆయన ఈ ఉద్యోగంలోకి రాకముందు హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో ఫిల్మ్ డైరెక్షన్‌లో డిప్లొమా చేశారు. తర్వాత మనసులోమాట, మున్నా సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గానూ పనిచేశారు. ఈ షార్ట్‌ఫిల్మ్‌కు కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం కూడా చేస్తుండటం విశేషం. ఆయనతోపాటు కోడైరెక్టర్‌గా శంకర్, ఎడిటింగ్ మఠంసరియాపల్లికి చెందిన పురుషోత్తం, కెమెరామెన్‌గా వాసు పనిచేస్తున్నారు.

మార్పు వస్తే సఫలమైనట్టే

ఏటా జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 190 మందికి పైగా మృతిచెందుతున్నారు. అటువంటి కుటుంబాలు జీవితాంతం ఆవేదన చెందుతున్నాయి. ప్రమాద సమయాల్లో విధులు నిర్వహించినప్పుడు చనిపోయిన వారి కుటుంబ సభ్యుల ఆవేదనను దగ్గరనుంచి చూశా! సామాజిక బాధ్యతగా ఈ షార్ట్‌ఫిల్మ్ రూపొందిస్తున్నా. ఈ ప్రయత్నం వల్ల వాహనదారుల్లో కొంతవరకైనా అవగాహన ఏర్పడి కొన్ని ప్రమాదాలు నివారించగలిగినా చిన్న ప్రయత్నం సఫలీకృతమైనట్టే!

– ఇ.శ్రీనివాస్, ఎస్సై



ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లించాలి

- నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సింహాచలం



మాట్లాడుతున్న నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సింహాచలం

కొత్తూరు: వంశధార నిర్వాసితుల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లించాలని నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగ రావు సింహాచలం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కొత్తూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.53 వేలు పునాదులు వేసేందుకు కూడా సరిపోవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణం అంచనా రేట్లు పెంచి కాంట్రాక్టర్‌కు వందల కోట్లు కట్టబెట్టిన ప్రభుత్వం, నిర్వాసితుల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఎందుకు పెంచడం లేదన్నారు. సర్వం త్యాగం చేసి చివరకు స్వగ్రామాలు కూడా విడిచిపెట్టి రోడ్డున పడిన నిర్వాసితులను చిన్నచూపు చూడటం సరికాదన్నారు. ఇళ్ల నిర్మాణ విలువ పెంచకుండా ఉన్న పళంగా ఇళ్లు నేల మట్టం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితుల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఏకలవ్య మోడల్ పాఠశాలల ప్రారంభం రేపు

సీతంపేట: ఈ నెల 3న రెండు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి లోతేటి శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాతపట్నం, సీతంపేట వైటీసీ కేంద్రాల్లో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గంధం చంద్రుడు వీటిని ప్రారంభిస్తారని అన్నారు. ఎంపికైన ఐదోతరగతి విద్యార్థులు మంగళవారం నాటికే ప్రధానోపాధ్యాయులు ఎస్కార్ట్ ద్వారా గాని, స్వయంగా గానీ వైటీసీ కేంద్రాలకు చేరేలా చూడాలన్నారు. విద్యార్థులు డ్రాప్ అవ్వకుండా చూడాలన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం

- వివరాలు రోజూ అప్‌లోడ్ చేయాలి
- అధికారులతో కలెక్టర్ ధనంజయరెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్: జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి–మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కె. ధనంజయరెడ్డి అన్నారు. జన్మభూమి కార్యక్రమ నిర్వహణపై ఆయన సోమవారం అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ (గ్రీవెన్స్) ప్రజా సమస్యలను జన్మభూమి కార్యక్రమంలో తక్షణమే పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సంబంధిత వివరాలను ప్రతిరోజూ అప్‌లోడ్ చేసి పంపించాలని ఆదేశించారు. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలు, హాజరైన ప్రజల సంఖ్య, తదితర వివరాలను ఫొటోలతో సహా అప్‌లోడ్ చేయాలన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు అర్హులకు అందించాలని, ఆస్తుల పంపిణీ కార్యక్రమం 11వ తేదీన నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో మండల స్థాయిలో చేపట్టాలన్నారు. జనవరి 2న బైరి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. 4న సీఎం చంద్రబాబు ఇచ్ఛాపురానికి రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ శాఖలు అందిస్తున్న పథకాలను స్టాల్స్‌లో ప్రదర్శించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్–2 పి.రజనీకాంత రావు, ముఖ్య ప్రణాళిక అధికారి వీవీఎల్ ప్రసన్న, జెడ్పీ సీఈఓ బి.నగేష్, డీఆర్‌డీఏ పీడీ జీసీ కిశోర్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా, జన్మభూమి కార్యక్రమంలో గ్రీవెన్స్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ఆదేశించారు. సోమవారం జన్మభూమి కార్యక్రమంపై ఆయన సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కరించి వారి సంతృప్తి కోసం పని చేయాలన్నారు. రోజు 8 నుంచి 9 గంటల వరకు అధికారులతో టెలీకాన్ఫరెన్సు ద్వారా జన్మభూమిలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలుసుకుంటామని తెలిపారు.

ఆదర్శ జంటలకు
ఆదరణ కరువే

- రద్దుకానున్న కులాంతర వివాహాల ప్రోత్సాహ పథకం
- ఇప్పటికే నిధులు మంజూరుకాక ఇబ్బందులు



గిరిజన సంక్షేమ కార్యాలయం

సీతంపేట: చంద్రన్న పెళ్లి కానుక నూతన పథకం ప్రవేశపెడితే ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కులాంతర వివాహ ప్రోత్సాహక నిధుల బకాయిల మాటేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వచ్చేనెల నుంచి ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చంద్రన్న పెళ్లి కానుక అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమలులో ఉన్న కులాంతర వివాహాల ప్రోత్సాహకాలను రద్దు చేయనుండటంతో గతంలో కులాంతర వివాహాలు చేసుకున్న ఆదర్శ జంటల్లో ఆందోళన మొదలైంది. మూడున్నరేళ్లుగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు సక్రమంగా చెల్లించకపోవడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ పథకం కింద ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు రూ.10 వేలు అందజేసేవారు. దీనిని దివంగత మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి హయంలో రూ.50 వేలుకు పెంచారు. దీంతో కులాంతర వివాహం చేసుకున్న వారికి కొంత ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రోత్సాహకాలు సక్రమంగా అమలు చేయడం లేదుకదా ఉన్న పథకాన్ని రద్దు చేసి కొత్తగా చంద్రన్న పెళ్లి కానుక పేరుతో నిధులు అందజేస్తామని చెబుతున్నారు.. ఇది ఎంత వరకు విజయవంతమవుతుందనే ఆందోళన ఎస్సీ, ఎస్టీల్లో మొదలైంది.

ఇదీ పరిస్థితి...

సమ సమాజ స్థాపనకు కులాంతర వివాహాలు తోడ్పడతాయని, వీరికి అన్నిర కాలుగా అండదండలు ఉంటాయని నాయకులు, అధికారులు చెప్పడమేకాని చేతల్లో చూపించడం లేదు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాలు రాకపోవడంతో ఆర్థికంగా వీరు చితికిపోతున్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక సాయం కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడండంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. 1999లో జస్టిస్ పున్నయ్య కమిటీ నివేదిక ప్రకారం విద్యార్హతను బట్టి విద్య, ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలి. చదువు లేని వారికి ఆయా జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి. కులాంతర వివాహం చేసుకుంటే కచ్చితంగా ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించింది. అన్నింటికీ ప్రభుత్వం ఆమోదం తెలిపినా అమలులో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోంది!

ప్రోత్సాహంలో అరకొరే!

కులాంతర వివాహం చేసుకున్న జంటకు సమాజం నిరాదరణకు గురికాకుండా చూసేందుకు ప్రభుత్వం జీవో 107 విడుదల చేసింది. దీని ప్రకారం ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ జేడీలు, డీఆర్‌డీఏ పీడీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారి, లీడ్‌బ్యాంక్ మేనేజరుల ఆరునెలలకొకసారి మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. సోషియల్ హెరాస్‌మెంట్ లేకుండా జంటకు భద్రత కల్పించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం రూ.50 వేలు ఆర్థికసాయం అందజేస్తుంది. ఐటీడీఏ పరిధిలో సబ్‌ప్లాన్ 20 గిరిజన మండలాల పరిధిలో మొత్తం 77 దంపతులకు రూ.34లక్షల70 వేలు మంజూరు చేయాల్సి ఉంది. కేవలం 32 ఆదర్శ జంటలకు గాను కేవలం రూ.13లక్షల 85 వేలు మాత్రమే నిధులు మంజూరయ్యాయి.

నిధులు మంజూరైన వెంటనే చెల్లిస్తాం



కులాంతర వివాహాలకు నిధులు రాని మాట వాస్తవమే. వచ్చిన నిధులు అందరికీ సమాన ప్రాతిపదికన చెల్లిస్తాం. ఈ ఏడాది ఇంకా బడ్జెట్ విడుదల కావాల్సి ఉంది.

– సీతారామయ్య, డీడీ ట్రైబుల్ వెల్ఫేర్

కాళ్లరిగేలా తిరుగుతున్నాం



కాళ్లరిగేలా తిరగాలిస్న పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో ఆన్‌లైన్ చేసుకున్న వారికి ఇప్పటివరకు నిధులను విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఇదిగో అంటున్నారే గానీ సాయం మాత్రం చేయడం లేదు. ఆదర్శ వివాహం చేసుకున్నానని మెచ్చుకోవడమే తప్పితే సాయం మాత్రం చేయడం లేదు.

– కె.భాస్కరరావు, కాగువాడ

కొత్త ఏడాది.. కోటి ఆశల వారధి



శ్రీకాకుళంలో ధర్మానకు శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- వైఎస్సార్ సీపీ నాయకులకు శుభాకాంక్షల వెల్లువ

శ్రీకాకుళం అర్బన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాల్లో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఆయా పార్టీ నాయకుల ఇళ్ల వద్ద పార్టీ కేడర్, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉత్సాహం చూపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నాయకుల ఇళ్లు కిటకిటలాడాయి. కొత్త ఏడాదిలో కార్యకర్తల అభీష్టాలు నెరవేరాలని నాయకులు ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి మాత్రం వేడుకలకు దూరంగా ఉన్నారు. వంశధార నిర్వాసితులు పడుతున్న బాధలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసన తెలుపుతూ ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు.

శ్రీకాకుళంలో..

మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు ఇంట సోమవారం కొత్తసంవత్సర సందడి నెలకొంది. ఉదయం 6గంటలు నుంచే ధర్మానకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు అధికారులు, నాయకులు, అభిమానులంతా క్యూలు కట్టారు.

ఆమదాలవలసలో..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తమ్మినేని సీతారాం ఇంట నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని పొందూరు, ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ మండలాలతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు, తమ్మినేని సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఈ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ్మినేని అభిమానులు, పార్టీ శ్రేణుల మధ్య నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాలకొండలో..



రాజాంలో ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకల్లో అభిమానులు, అధికారులు

పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి స్వగృహమైన వీరఘట్టం మండలం వండువ గ్రామంలో పార్టీ శ్రేణులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కార్యకర్తలతో సందడిగా గడిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రం పాలకొండలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు పాలవలస రాజశేఖరం స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలతో పాటు నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా చేపట్టారు. పాలకొండ, రాజాం ఎమ్మెల్యేలు కళావతి, జోగులుతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస విక్రాంత్‌ల నేతృత్వంలో వేడుకలు జరిగాయి. నాలుగు మండలాల తోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ అభిమానులు, పాలవలస సన్నిహితులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



వీరఘట్టం: ఎమ్మెల్యే కళావతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు,కార్యకర్తలు



ఆమదాలవలస: తమ్మినేనికి అభినందనలు తెలుపుతున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రమేష్‌కుమార్, కౌన్సిలర్లు

పాతపట్నంలో..

పాతపట్నం నియోజకవర్గంలో పార్టీ మండలస్థాయి నాయకులు నూతన వేడుకలు నిర్వహించుకున్నారు. గ్రామాల్లో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్వీట్లు పంచిపెట్టారు. జిల్లాస్థాయి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఇక్కడి నుంచి తరలివెళ్లారు.

ఎచ్చెర్లలో..

ఎచ్చెర్ల మండలం రణస్థలం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్‌కుమార్‌కు ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం, రణస్థలం మండలాలల నుంచి నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

రాజాం..

రాజాం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కంబాల జోగులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మండలంలోని కంచరాంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ టంకాల పాపినాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వంగర మండలంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. రేగిడి మండలంలో జిల్లా కార్యదర్శి టంకాల అచ్చెన్నాయుడు, మండల కన్వీనర్ వావిలపల్లి జగన్మోహనరావుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

నరసన్నపేటలో..

నియోజకవర్గంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో న్యూ ఇయర్ కేకును కట్ చేశారు. నందిగాం మండలంలో ఎంపీపీ యర్రా విశ్వశాంతి చక్రవర్తి, సర్పంచ్ నడుపూరు శ్యామల శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ కె.బాలకృష్ణ, పార్టీ మండల కన్వీనర్ బి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కోటబొమ్మాళి మండలంలో మండల కన్వీనర్ ఎస్.హేమసుందరరాజు నాయకులు ఎ.రామారావు, డి.వెంకట్రావు, పి.వెంకట్రావు, కె.సంజీవరావుతో పాటు కార్యకర్తల సమక్షంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. సంతబొమ్మాళి మండలంలో మండల కన్వీనర్ బి.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పలాస నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సమన్వయ కర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉదయం ఆరుగంటల నుంచి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు మండలాల నుంచి ముఖ్య నేతలు కార్యాలయానకు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త నర్తు రామారావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఇచ్ఛాపురం మునిసిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు కాళ్ల దేవరాజుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగా యి. కంచిలిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సోంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు తడక జోగారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



పోలాకి: ధర్మాన కృష్ణదాస్, పద్మప్రియలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పిలుపు

శ్రీకాకుళం పాతబస్టాండ్: కొత్త ఏడాదిలో ప్రజలు, నాయకులు, అధికారులు సమష్టిగా కృషి చేసి జిల్లాను అభివృద్ధి చేద్దామని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కలెక్టర్‌ను పలు శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలు లేకుండా, అన్ని పథకాలు పొందాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు వారి విధులు సక్రమంగా నిర్వహించడం వల్ల ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు, జాయింట్ కలెక్టర్–2 పి.రజనీకాంతారావు, డీఆర్‌డీఏ పీడీ కిశోర్‌కుమార్, డుమా పీడీ హెచ్.కూర్మారావు, పశు సంవర్థక శాఖ జేడీ మెట్ట వెంకటేశ్వర్లు, ఆర్‌డీఓలు ఆర్.గున్నయ్య, బలివాడ దయానిధి, వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ చైర్మన్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ నాయకులు గొండు కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా రెవెన్యూ సర్వీసుల సంఘం ప్రతినిధులు జె.రామారావు, పి.వేణుగోపాలరావు, బి.ప్రకాశరావు తదితరులు, వ్యవసాయ శాఖ జేడీ జి.రామారావు, ఏడీ బీవీ తిరుమలరావు, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, కో ఆపరేటివ్ అధికారి బి.శ్రీహరిరావు, ఐసీడీఎస్ పీడీ లీలావతి, రాజీవ్ విద్యామిషన్ పీడీ త్రినాథరావు, సిబ్బంది, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్‌బాబు, సిబ్బంది, సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం వెంకటేశ్వరరావు, వయోజన విద్యా డీడీ కృష్ణారావు, కలెక్టరేట్ ఉద్యోగులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు) ప్రిన్సిపాల్ ఎం.బాబారావు, జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు బి.రమేష్, తదితరులు, డీపీఆర్‌ఓ ఎల్.రమేష్, బీసీ సంక్షేమ, శాఖ అధికారి కె.శ్రీదేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజారావులు, ఆర్టీసీ సీటీఎం శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.చంద్రపతిరావు, పలు సంఘాల ప్రతినిధులు, అధికారులు, కలెక్టర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సర్వీసు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



కలెక్టర్‌తో జేసీ, జేసీ-2, ఆర్‌డీఓలు మాట్లాడుతున్న దృశ్యం



ఏపీ రెవెన్యూ సర్వీసుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు



కలెక్టర్‌ను కలిసిన డీఆర్‌డీఏ పీడీ కిశోర్ కుమార్, సిబ్బంది

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సుబ్బమ్మ



కంచిలి: మండలంలోని పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొడ్డేపల్లి సుబ్బమ్మ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు తనకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయిపూలే అవార్డుకు రాష్ట్రవ్యాప్తంగా టీచర్లను ఎంపిక చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ నెల 3వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించబోయే ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందిస్తారని పేర్కొన్నారు.

మాటలు నీటి మూటలేనా?

కొత్తూరు: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా కొత్తూరు పరిసరప్రాంత వాసులు గతాన్ని గుర్తు చేసుకుంటున్నారు. గత ఏడాది మండలంలోని బలద గ్రామంలో ఇదే కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. వంశధార నదీతీర ప్రాంతంలోని బలద, హంస, కడుము, కురిగాం, దిమిలి, అల్తి, పొనుటూరు, రాయల, మాతల, కుద్దిగాం, మాకవరంతో పాటు 12 పంచాయతీలకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మెగా వాటర్ స్కీమ్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ పథకం ఇంత వరకు మంజూరుకు నోచుకోలేదు. లో వోల్టేజ్‌తో 12 పంచాయతీలకు విద్యుత్ సమస్య ఉన్నందున సబ్ స్టేషన్ మంజూరు చేయాలని ప్రజలు కోరారు. సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తామని చెప్పిన మంత్రి చెప్పారు. ఈ విషయమై కనీసం ప్రతిపాదనలు కూడా జరగలేదు. వీటితో పాటు ఇంకా చాలా హామీలిచ్చారు. ఏడాది గడుస్తున్నా ఆ మాటల ఊసెత్తిన దాఖలా కనిపించడం లేదు. ఇప్పుడు ఏడాది తర్వాత మళ్లీ బలద నుంచే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. గత హామీలే అమలుచేయని వారు ఇంకేం పనులు చేస్తారని స్థానికులంటున్నారు.

9న తాలూకా కేంద్రాల్లో ధర్నా

పొందూరు:

పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9న తాలూకా కేంద్రాల్లో ధర్నా నిర్వహించనున్నామని ఏపీ సీపీఎస్ గౌరవ అధ్యక్షుడు కృష్ణమూర్తి, అధ్యక్షుడు జనార్దనరావు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఉద్యోగి 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి సేవలు అందించి వృద్ధాప్యంలో గౌరవంగా జీవితం గడపేందుకు ఉన్న సామాజిక భద్రత పింఛన్‌ను రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు. కుటుంబానికి భద్రత కల్పిస్తున్న పెన్షన్ స్కీంను తొలగించి కనీస భద్రత లేని సీపీఎస్ పథకాన్ని అంటగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ పొందడం తమ హక్కు అని.. దీనిని సాధించేందుకు తాలూకా కేంద్రాల్లో నిర్వహించనున్న ధర్నాలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో కార్యక్రమంలో ఉద్యోగులు గోపాలరావు, రమణమూర్తి, మధుబాబు, అర్జునరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

గార మండల సర్పంచ్‌ల నంబర్లు

పంచాయతీ పేరు	సర్పంచ్	ఫోన్ నంబర్
అంబళ్లవలస	కె.సూరమ్మ	8106866590
అంపోలు	జి.వెంకటరమణమూర్తి	9704127111
బోరవానిపేట	బి.మనోరమ	9440754165
బందరువానిపేట	జి.లక్ష్మమ్మ	9949061409
బూరవల్లి	ఎం.ఆగ్నేయ	9490903117
బలరాంపురం	కె.లక్ష్మీ	9989105426
కళింగపట్నం	పి.కృష్ణమూర్తి	9440106127
గొంటి	ఎస్.ధర్మరాజు	9490346068
గార	బి.వెంకటప్పారావు	9440289383
పోర్టు కళింగపట్నం	ఎం.లక్ష్మీజనార్ధనరావు	9491815550
కొర్ని	ఎ.దశరధరావు	9000139264
కొర్లాం	పి.శ్రీహరిరావు	9010436297
కె.సైరిగాం	ఎం.రాంబాబు	8464911927
నిజామాబాద్	ఏ.భారతి	9966270885
రామచంద్రాపురం	ఏ.అంబికచినబాబు	9291680904
శాలిహుండం	కె.ఆదినారాయణ	8008276149
శ్రీకూర్మం	బి.రామశేషు	9440546491
సతివాడ	జి.ప్రభాకరరావు	9000482092
తూలుగు	కె.జగదీష్	9949087764
పూసర్లపాడు	ఎ.ఇందిరాగాంధీ	9989339658
తోనంగి	వి.భారతిభాస్కరరావు	9440058610
వమరవల్లి	ఎల్.బీ. రాధాకృష్ణారెడ్డి	9553427713
వత్సవలస	డి.కుమారి	9703784979
వాడాడ	బి.సావిత్రి	9966569507



సూర్యమహల్:	**రామకృష్ణ:**
హలో	జవాన్
చంద్రమహల్:	**మారుతి:**
ఒక్క క్షణం	ప్రాజెక్టు జెడ్
ఎస్వీసీ:	**కిన్నెర:**
ఎంసీఏ	టూ కంట్రీస్
సరస్వతీమహల్:	**కీర్తన:**
జూమంజీ	జూమంజీ

అధ్వానంగా వ్యవసాయ శాఖ కార్యాలయం



తుప్పు పట్టిన కిటికీలు



వేలాడుతున్న విద్యుత్ తీగలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం అధ్వానంగా మారుతోంది. ఎప్పుడు ఏ కిటికీ ఊడుతుందో, ఏ వైరు మీద పడుతుంతో, శ్లాబ్ పెచ్చులూడుతుం దేమోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. చిన్నపాటి వాన కురిస్తే చాలు శ్లాబు నుంచి నీళ్లు పడి కార్యాలయం అంతా బురదగా మారుతుంది. దీంతో విలువైన కాగితాలు పాడైపోతున్నాయి. అధికారులు కూడా బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి మరమ్మతులు చేస్తే బాగుంటుందని ఆ శాఖ సిబ్బంది కోరుతున్నారు.

22వ రోజుకి చేరిన మత్స్యకారుల దీక్షలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్పించాలని, టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద చేపట్టిన మత్స్యకారుల రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 22వ రోజుకి చేరాయి. దీక్షల్లో గార మండలం మొగదాలపాడు గ్రామంకి ఎంపీటీసీ చీకటి చిన్నన, సొసైటీ అధ్యక్షులు పుక్కల్ల సూరిబాబు, గరికిన వెంకట సాయి, పప్పు సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు. కమిటీ సభ్యులు చింతపల్లి సూర్యనారాయణ, మోస పాల్గుణరాజు, కొనాడ నర్సింగరావు, మైలపల్లి లక్ష్మణరావు, కారి అప్పారావు, ఎం.పోలీసు, వారాది సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.



కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మత్స్యకారులు

‘క్రీడల్లో రాణించాలి’



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో సంక్షేమ పాఠశాల సిబ్బంది

గార: ఈ ఏడాది క్రీడల్లో మరింతగా రాణించాలని జ్యోతి బాపూలే బీసీ హాస్టల్ ప్రిన్సిపాల్ యు.గణపతిరావు అన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని సోమవారం పాఠశాలలో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో వ్యక్తిగత చాంపియన్‌షిప్ సాధించిన పదో తరగతికి చెందిన ఎస్.అనిల్ 100, 200 మీటర్ల పరుగుపందెం, ట్రిపుల్ జంప్‌లో చాంపియన్ షిప్ సాధించారు. అనిల్‌తో పాటు పోటీల్లో పాల్గొన్న 30 మంది క్రీడాకారులను ఆయన అభినందించారు.

‘కానుక’లపై అసంతృప్తి

గార:

పురుగులు పట్టిన గోధుమ పిండి, ఉడకని కందిపప్పు, నెయ్యి పేరుతో డాల్డా, తీపి లేని బెల్లం.. సర్కారు సామాన్యుడికి ఇచ్చిన కానుకలివి. అంతేకాదు ఏకంగా 500 గ్రాములు ఉండాల్సిన బెల్లం 480 గ్రాములు, నెయ్యి 100 గ్రాములు ఉండాల్సిన పేకింగ్‌లో కేవలం 90 గ్రాములు ఇలా అన్ని తూకంలో తేడాలే. క్రిస్మస్, సంక్రాంతి కానుకలంటూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి పేరిట ప్రభుత్వమే నాసిరకం సరుకులు ఇస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇటీవల క్రిస్మస్ పర్వదినం ఇచ్చిన సరుకులు నాసిరకంగా ఉండటమే కాకుండా తూకంలో కూడా తేడాలు ఉన్నాయి. గతంలోని రాష్ట్రప్రభుత్వం పేదలకు ప్రతి నెలా 8 సరుకులను ఇస్తే ఈ ప్రభుత్వం మాత్రం ఏడాదికోమారు చంద్రన్న కానులంటూ హడావిడి చేస్తూ సరుకులను ఉచితంగా ఇస్తోంది. ఈ కానుకల్లో కిలో గోధుమపిండి, శనగపప్పు, అరకేజీ బెల్లం, అరకేజీ కందిపప్పు, పామాయిల్ లీటరు, నెయ్యి 100 గ్రాములు రేషన్ డిపోల ద్వారా తెల్లకార్డు కలిగిన వారికి ఉచితంగా ఇచ్చారు. ఇచ్చిన సరుకుల్లో మాత్రం నాణ్యత కొరవడటంతో పాటు తూకానికి సరిపడా సరుకులు లేవని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఇది రేషన్ డిపో డీలర్లు తగ్గించి ఇచ్చేందుకు వీలు లేకుండా పక్కా ప్యాకింగ్‌తో సరుకులు వచ్చాయి. మండలంలో 50 డిపోల పరిధిలో 26,892 మందికి చంద్రన్న పేరుతో సరుకులు ఇప్పటికే డిపోలకు చేరుకున్నాయి.

వీటిలో క్రైస్తవ కుటుంబాలకు ఈ కానుకలు అందజేశారు. సరుకుల్లో నాణ్యతపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యాపారస్తుడు మోసం చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న భరోసా ఉంటుందని, నేరుగా ప్రభుత్వం ఇస్తున్న సరుకుల్లోనే నాణ్యత కొరవడితే మేం ఎవ్వరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పక్కాగా సంక్రాంతి సరుకుల పంపిణీ

ఆమదాలవలస రూరల్:

రాష్ట్ర ప్రభుత్వం తెల్ల కార్డుదారులకు సంక్రాంతి కానుకగా ఉచితంగా అందించనున్న సంక్రాంతి సరుకుల పంపిణీ ప్రక్రియను డీలర్లు సక్రమంగా నిర్వహించాలని సివిల్ సప్లైడీటీ గురుగుబెల్లి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఇప్పటికే డీలర్లకు సరుకుల పంపిణీపై పలు సూచనలు అందజేశామని తెలిపారు. కార్డుదారులకు అందించే రేషన్ సరుకులతో పాటు సంక్రాంతి సరుకులు కూడా ఈ-పాస్ విధానంలోనే అందజేయాలని సూచించారు.

మొత్తం ఆరు రకాల సరుకులను లబ్ధిదారులు సమయపాలన పాటిస్తూ డిపోల వద్ద పొందాలని ఆయన కోరారు. ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

శ్రీకాకుళం పోలీసు అధికారుల నంబర్లు

జిల్లా ఎస్పీ	– 9440795800
ఓఎస్డీ	– 9440795801
శ్రీకాకుళం డీఎస్పీ	– 9440795803
ఒకటోపట్టణ సీఐ	–9440795806
ఒకటోపట్టణ ఎస్ఐ	–9440795818
రెండోపట్టణ సీఐ	– 9440795819
ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్	08942–222333
రెండోపట్టణ పోలీస్‌స్టేషన్	08942–222128
జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయం	08942–222508
అడిషనల్ సూపరింటెంటెంట్ ఆఫ్ పోలీస్	08942–222514
ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ (ఆర్ఐ) కార్యాలయం	08942–281859
శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయం	08942–223479
ఒకటో పట్టణ సీఐ పోలీస్‌స్టేషన్	08942–222506
శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్	08942–221451
గార పోలీస్‌స్టేషన్	08942–233133
మహిళా పోలీస్‌స్టేషన్	08942–229780
ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్	08942–223066
డీసీఆర్‌బీ కార్యాలయం	08942–226533

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant,
ZPHS, Kammakandriga,
Chittoor.

10th Class Special

Biology (EM)

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు



మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతి శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. ‘ఒరులేయని యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’ ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సుల్లో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. ‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’ అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..’ అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..’ ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు–హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాశీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంపరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..

- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: మార్చి 31.
- పరీక్ష తేది: మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.


ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





జాతీయ స్థాయి పోటీలకు ఏపీ టీమ్ మేనేజర్‌గా రమేష్


రమేష్‌ను అభినందిస్తున్న ఉప విద్యా శాఖాధికారి అప్పలస్వామి

టెక్కలి: ఈ నెల 5 నుంచి 7 వరకు మంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి లగోరి పోటీలకు ఏపీ నుంచి టెక్కలికి చెందిన పీఈటీ ఎస్.రమేష్ టీమ్ మేనేజర్‌గా ఎంపికై నట్లు జిల్లా కార్యదర్శి బి.నారాయణరావు తెలిపారు. ఈ మేరకు ఉప విద్యాశాఖాధికారి (జెడ్పీ) బి.అప్పలస్వామి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి రమేష్‌ను అభినందించారు. జాతీయ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలన్నారు.

జన'సంద్రం'


పుక్కళ్లపాలెం తీరంలో గుమిగూడిన జనం

కవిటి: కవిటి సమీపంలోని పుక్కళ్లపాలెం బీచ్, నెలవంక, కపాసుకుద్ది, చిన్నకర్రివానిపాలెం, ఇద్దివానిపాలెం, కళింగపట్నంలలో బీచ్‌లు సోమవారం జనసంద్రాన్ని తలపించేలా ప్రజలతో కిక్కిరిసి పోయాయి. ఈ సందర్భంగా పలువురు సైకత శిల్పాలు రూపొందించగా మరికొందరు ఫాస్ట్‌ఫుడ్ స్టాళ్లు పెట్టి వ్యాపారాలు చేశారు.

ఆరోగ్యం అభివృద్ధి దిశగా కొత్త ఏడాది

- ఆదిత్యునికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఉన్నతాధికారులు

అరసవల్లి:

జిల్లాలో సమగ్రాభివృద్ధితో పాటు ప్రజలు పూర్తి స్థాయి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణస్వామికి జిల్లా ఉన్నతాధికారులు మొక్కుకున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ, జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు తదితరులు ఆదిత్యున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. వీరికి ఆలయ ఈఓ వి.శ్యామలాదేవి, ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ తదితరులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయంలో అర్చనలు చేయించారు. అనంతరం వీరికి అనివెట్టి మండపంలో స్వామి వారి ఆశీర్వచనాన్ని, స్వామి వారి ప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంతా సుఖంగా ఉండాలని, ఈ ఏడాది అభివృద్ధి దిశగా జిల్లా ప్రగతి పరుగులు తీయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ కూడా మాట్లాడుతూ కొత్త సంవత్సరాది జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు కూడా మంచి జరగాలని ఆకాంక్షించారు.

శుభాకాంక్షల వెల్లువ..

జిల్లాలో పలువురు శాఖాధికారులకు ఆయా విభాగాల, మండలాలకు చెందిన అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలను తెలియజేశారు. జిల్లా పరిషత్ సీఈఓ బి.నగేష్‌కు ఎంపీడీఓలు, సూపరింటెండెంట్లు, జెడ్పీ కార్యాలయ సిబ్బంది, పంచాయతీరాజ్, మంచినీటి సరఫరా విభాగం, ఇంజినీరింగ్ శాఖ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి బంటుపల్లి కోటేశ్వరరావుకు జిల్లాలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఈ దత్తి సత్యనారాయణకు జిల్లాలో ఉన్న విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు పలు యూనియన్ నేతలు, కాంట్రాక్టర్లు కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.శ్యామలాదేవికి కూడా జిల్లాలో పలు దేవాలయాల ఈఓలు, మేనేజర్లు, అరసవల్లి ఆలయ ఉద్యోగులు, పలు బ్యాంకు అధికారులు, కాంట్రాక్టర్లు కూడా తరలివచ్చి ఆమెకు ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.


ఆదిత్యుని సన్నిధిలో జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి


అరసవల్లి ఆలయ ఈఓ శ్యామలాదేవికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం


అనివెట్టి మండపంలో కూర్చున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ కుటుంబసభ్యులు

చురుగ్గా సాగుతున్న పనులు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాప్, వే ఫౌండేషన్ సంయుక్త సౌజన్యంతో కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ పేరిట శ్రీకాకుళంలో జనవరి 5 నుంచి 7వరకు 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ పోటీలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల ఆతిథ్యాన్ని అందిస్తోంది. అయితే మీట్‌ను ప్రభుత్వం తరపున శాప్ చేసేందుకు ముందుకొచ్చినప్పటికీ ఇప్పటికీ నిధులు కేటాయింపు చేయక పోవడంతో నిర్వాహకుల్లో టెన్షన్ మొదలైంది.

చకచకా ఏర్పాట్లు..

ఇదిలా ఉండగా ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని తీర్చిదిద్దే పనులు చకచకా సాగుతున్నాయి. మైదానాన్ని గత మూడు వారాలుగా ట్రాక్టర్లు,జేసీబీలతో చదును చేయిస్తున్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను విస్తరించి, ముస్తాబు చేస్తున్నారు. పలు అథ్లెటిక్స్ కోర్టులకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు మైదానాన్ని గట్టిపరిచేందుకు వాటరింగ్ చేయిస్తున్నారు. అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, డీఎస్‌డీఓ బి.శ్రీనివాసకుమార్, మరో అథ్లెటిక్స్ కోచ్ డాక్టర్ కె.శ్రీధర్‌రావు పర్యవేక్షణలో ఆదివారం రన్నింగ్‌ట్రాక్ మార్కింగ్‌లు మొదలుపెట్టారు. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బొడ్డేపల్లి నారాయణరావు, పాలకొండ అప్పారావు, కార్యదర్శి ఎండీ కాసింఖాన్, మీట్ కార్యనిర్వహణ కార్యదర్శి చల్లా జగదీష్, మంతిన వాసుదేవాచారి, సంపతిరావు శ్రీనివాసరావు తదితరులు దగ్గరుండి పనులు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు వాటరింగ్ చేసి బుధవారం తుది మెరుగులు దిద్దనున్నారు.

టెన్షన్ టెన్షన్..

రాష్ట్ర పోటీల కోసం ఈనెల 4వ తేదీన సాయంత్రానికి చాలా వరకు జిల్లాల మాస్టర్స్ అథ్లెట్స్ జిల్లాకు చేరుకోనున్నారు. సుమారు 2వేల మంది ప్రాతినిధ్యం వహించే ఈ పోటీల్లో పోటీలకు హాజరయ్యేవారికి స్థానికంగా వసతి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాల మైదానంలో ఉన్న యూత్ ట్రైబల్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో భోజన ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం తరపున మీట్‌ను ప్రతిష్ఠాత్మకంగా చేస్తామని చెబుతున్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా నిధులు కేటాయింపు చేయడంతో నిర్వాహక కమిటీ ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. విశాఖపట్నంకు చెందిన వే ఫౌండేషన్ సీఈఓ గంటా స్వామి నిధుల సమీకరణ బాధ్యతను తీసుకోవడం, ఆయన విశాఖలో ఉంటుండంతో ఏంచేయాలో తెలియక నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు.


మైదానానికి వాటరింగ్ చేస్తున్న సిబ్బంది


రన్నింగ్ ట్రాక్‌కు మార్కింగ్ చేస్తున్న అధికారులు

'జన్మభూమి' క్రీడా పోరుకు సిద్ధం

- నేటి నుంచి 'జన్మభూమి–మా ఊరు' క్రీడా పోటీలు
- పంచాయతీ, మండల స్థాయి పోటీల నిర్వహణకు చర్యలు
- నిధుల ఊసెత్తని పాలకులు, అధికారులు

శ్రీకాకుళం న్యూకాలనీ:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు ఈ పోటీలను నిర్వహించేందుకు సమాయత్తమవుతోంది. ఇందుకు సంబంధించి శాప్ నుంచి వెలువడిన షెడ్యూల్‌ను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ సోమవారం సాయంత్రం వెల్లడించారు. పంచాయితీ/మండల స్థాయిలో పోటీలు సంబంధిత హెడ్‌క్వార్టర్ హైస్కూల్ నందు ఎంఈఓ, హెచ్‌ఎం, జన్మభూమి కమిటీల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 2 నుంచి 5 వరకు పంచాయతీల పరిధిలోని అంతర్ గ్రామస్థాయి పోటీలు, ఈనెల 6 నుంచి 10వరకు మండల పరిధిలోని అంతర్ పంచాయతీ క్రీడా పోటీలు జరగనున్నాయని చెప్పారు. క్రీడాంశాల షెడ్యూల్‌లో భాగంగా గ్రామస్థాయిలో 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖోఖో, 5న అథ్లెటిక్స్. మండలస్థాయి షెడ్యూల్‌లో 6న కబడ్డీ, 7న 5కె రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10 అథ్లెటిక్స్ జరగనున్నాయని తెలిపారు. అథ్లెటిక్స్ పోటీల్లో 100మీటర్లు, 200మీటర్ల పరుగుపందాలు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ ఈవెంట్స్‌లో పోటీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే 7వ తేదీన మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఉదయం 7.30 గంటలకు 5కె రన్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు కూడా పైన పేర్కొన్న కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. 11వ తేదీన సాయంత్రం విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. క్రీడల నిర్వహణలో భాగంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ(డీఎస్ఏ) తరపున ప్రతి నియోజకవర్గానికి ఒక డీఎస్ఏ కోచ్‌ని, ఎన్‌వైకె వలంటీర్లను పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. ప్రతిరోజు నివేదికను డీఎస్ఏ వెబ్‌సైట్‌కు, శాప్ వెబ్‌సైట్‌కి మెయిల్‌లో పంపించాలని శాప్ ఎండీ ఎన్.బంగారాజు ఆదేశించినట్లు శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. అయితే ఈ పోటీల నిర్వహణకు అవసరమైన నిధుల కేటాయింపులో మాత్రం ఎవరూ నోరు మెదపడం లేదు. దీనికి తోడు పబ్లిక్ పరీక్షల ముందు ఇలా పోటీలు నిర్వహించడంపై విద్యార్థులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సీఎం పర్యటనపై అధికారులతో సమీక్ష

రాజాం సిటీ: ఈ నెల 4న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకు సంబంధించి రాజాంలో మంత్రి కళావెంకటరావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షకు కలెక్టర్ ధనంజయరెడ్డి, జేసీ చక్రధరబాబు, ఏజేసీ రజనీకాంతారావులు హాజరయ్యారు. సీఎం పర్యటనకు జరుగుతున్న ఏర్పాట్లపై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

3న హాకీ క్రీడాకారుల ఎంపిక

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం తరపున అంతర విశ్వవిద్యాలయం పోటీల్లో పాల్గొనే పురుషుల హాకీ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఈనెల 3న ఉదయం 9 గంటలకు శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు వర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు సోమవారం చెప్పారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22 నుంచి 28 వరకు బెంగళూరు విశ్వవిద్యాలయంలో జరిగే అంతర విశ్వవిద్యాలయాలు క్రీడల్లో పాల్గొంటారని చెప్పారు. హాజరయ్యే విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలని తెలిపారు.



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్పసముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వే ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు

ప్రజా సంకల్ప యాత్ర



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి